Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 38 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 04-02-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

## వసంత పంచమి వేళ భక్తులతో
# కిక్కిరిసిపోతున్న కుంభమేళా..





వసంత పంచమిని పురస్కరించుకుని కుంభమేళాలో సోమవారం లక్షలమంది భక్తులు, సాధువులు, అఖాడాలు పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ తెల్లవారుజామున వివిధ అఖాడాలకు చెందిన సాధువులు తమ మహామండలేశ్వరుల నేతృత్వంలో త్రివేణి సంగమానికి చేరుకుని ఉదయం 5 గంటలకు అమృత్ స్నానం చేశారు. ఉత్తరప్రదేశ్ ఇన్ఫర్మేషన్ విభాగం ప్రకారం ఉదయం 8 గంటల సమయానికి 62.25 లక్షల మంది పవిత్ర స్నానాలు ఆచరించారు. మొత్తంగా ఆదివారం వరకు 34.97 కోట్ల మంది భక్తులు కుంభమేళాను సందర్శించుకున్నారు. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మరణించారు. ఈ నేపథ్యంలో వసంత పంచమి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సంప్రదాయం ప్రకారం సన్యాసి, బైరాగి, ఉదాసీన్ అనే మూడు శాఖలకు చెందిన అఖాడాలు ముందుగా నిర్ణయించిన ప్రకారం పవిత్ర స్నానాలు చేస్తున్నారు. కాగా, నేడు ఒక్క రోజే దాదాపు 5 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అలాగే, మాఘ పూర్ణిమను పురస్కరించుకుని ఈ నెల 12న, మహాశివరాత్రి సందర్భంగా 26న కూడా కుంభమేళాకు భక్తులు పోటెత్తే అవకాశం ఉంది.

2

- 8 గంటల సమయానికి 62 లక్షల మంది స్నానాలు
- ఉదయం 5 గంటలకు త్రివేణి సంగమంలో అఖాడాల స్నానాలు
- నేడు మొత్తంగా 5 కోట్ల మంది వరకు స్నానాలు ఆచరించే అవకాశం
- ఆదివారం నాటికి 34.97 కోట్ల మంది స్నానాలు



## ముందే మొదలైన వేసవి..

### - తెలంగాణలో ఉక్కపోత

హైదరాబాద్: ఏంట్రా బాబోయ్ ఈ చలి..మరీ ఇలా చంపేస్తోంది. ఇది నిన్న మొన్నటి వరకూ వినిపించిన మాటలు. ఇప్పుడు సీన్ మారింది. ఏంటో అప్పుడే ఈ ఉక్కపోత అని నిట్టూరుస్తున్నారు. తెలంగాణలోని వాతావరణంలో ఇంత తొందరగా మార్పులు వచ్చేశాయి. జనవరి మొదటి వారం నుంచి గడగడ వణికిపోయేలా చలి గాలులు వీచాయి. మధ్యాహ్నం కాస్త ఎండపొడ అనిపించినా..సాయంత్రం 5 గంటల నుంచే మళ్లీ చలి మొదలైపోయింది. కానీ..తెలంగాణ రాష్ట్రంలో జనవరి ముగిసే సమయానికి వాతావారణంలో అనూహ్య మార్పు వచ్చింది. చలి గాలులు తగ్గిపోయి వేడి మొదలైంది. అలా రెండు నెలల వింటర్కి గుడ్బై చెప్పినట్టైంది. తెలంగాణలో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కొద్ది రోజులుగా పెరుగు తున్నాయి. కొన్ని చోట్ల 34-37 డిగ్రీల

మిగతా 2లో

## 'కేజ్రీవాల్ జీ, యమునా నది
# నీళ్లు తాగి చూడండి..

### ఆసుపత్రికి వచ్చి పరామర్శిస్తా.. రాహుల్ గాంధీ

- ఐదేళ్లలో యమునా నదిని శుద్ధి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేసిన కాంగ్రెస్ ఎంపీ
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ పై సంచలన ఆరోపణలు
- మోదీకి కేజ్రీవాల్కు తేడా లేదని, దళితులను దూరం పెడతారని విమర్శ





ఢిల్లీ : అవినీతిని అంతం చేస్తానని, కొత్త రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేస్తానని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అరవింద్ కేజ్రీవాల్ చివరకు నరేంద్ర మోదీకి డూప్ లాగా మారిపోయాడని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాహుల్ గాంధీ ఆమ్ఆద్మీ నేతపైమండిపడ్డారు. ఐదేళ్లలో యమునా నదిని శుద్ధి చేస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చి పదేళ్లు గడిచాయని చెప్పారు. యమునా నది శుద్ధి అయినట్లేనా అని ప్రశ్నించారు. దమ్ముంటే యమునా నది నీటిని తాగాలని కేజ్రీవాల్కు సవాల్ విసిరారు. ఆయన నిజంగానే తాగితే తర్వాత ఆసుపత్రికి వెళ్లి పరామర్శిస్తానని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఆ నీరు తాగితే

మిగతా 2లో

## అయిదేళ్లలో ఆర్థికంగా పతనం: సాయం చేయలంటూ
# ఆర్థిక సంఘం చైర్మన్కు చంద్రబాబు వినతి

- ఆర్థికంగా చేయూత ఇస్తే బయటపడతాం
- ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటాం
- లాజిస్టిక్ , పోర్టు, పరిశ్రమలు, ఐటి, ఎఐలపై దృష్టి పెట్టాం
- గ్రీన్ ఎనర్జీ పై ప్రత్యేక దృష్టి సారించాం
- ఇవన్నీ ముందుకు సాగాలంటే నిధులు అవసరం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్తో ఎపి పరిస్థితి వివరణ
- తగిన సాయం చేయలంటూ 16వ ఆర్థిక సంఘం చైర్మన్కు చంద్రబాబు వినతి



న్యూఢిల్లీ : గత అయిదేళ్లలో ఆర్థికంగా చితికిపోయాం..మళ్లీ గాడిన రాష్ట్రం పడాలంటే నిధులు అధికంగా ఇవ్వాని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాను కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం నేడు ఆయనతో భేటి అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది.ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా

మిగతా 2లో



# 5 లక్షల మందితో కేసీఆర్ సభ..!!

### - త్వరలో గజ్వేల్లో నిర్వహణ - ప్రభుత్వ వైఫల్యాలే ఎజెండా

హైదరాబాద్: కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలపై నిలదీసేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతోంది. గజ్వేల్లో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. 'నేను కొడితే మామూలుగా ఉండదు.. తొందర్లోనే భారీ బహిరంగసభ పెడదాం' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇటీవలే పార్టీ శ్రేణులతో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే సభ నిర్వహణకు గులాబీ పార్టీ కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యమే అజెండాగా ఈ సభను నిర్వహించాలని కారు పార్టీ భావిస్తోంది. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్లోనే సభను

మిగతా 2లో



## తెలంగాణ బీజేపీ జిల్లా అధ్యక్షుల ప్రకటన..
# 25 జిల్లాల అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ

హైదరాబాద్: తెలంగాణ బీజేపీలో సంస్థాగత ఎన్నికల సందడి మొదలైంది. పార్టీ బూత్, గ్రామ, మండల కమిటీల ఎన్నికలు పూర్తి చేసుకున్న రాష్ట్ర బీజేపీ నాయకత్వం జిల్లా కమిటీల అధ్యక్షుల ఎంపికపై దృష్టి సారించింది. ఈ మేరకు ఇవాళ మొత్తం 27 జిల్లాలకుగాను ఆ పార్టీ రాష్ట్ర అధిష్టానం జిల్లా అధ్యక్షులను అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్ అధ్యక్షుడిగా లంక దీపక్ రెడ్డి, అదేవిధంగా జయశంకర్ భూపాల్పల్లి అధ్యక్షుడిగా నిశిధర్ రెడ్డి, కామారెడ్డి అధ్యక్షుడిగా నీలం చిన్న రాజులు, హనుమకొండ అధ్యక్షుడిగా కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ అధ్యక్షుడిగా గంట రవి కుమార్, నల్లగొండ అధ్యక్షుడిగా నాగం వర్షిత్ రెడ్డి, జగిత్యాల అధ్యక్షుడిగా రాచకొండ యాదగిరి బాబు, జనగామ- సౌడ రమేశ్, నిజామాబాద్ - దినేష్ కులాచారి, వనపర్తి- నారాయణ,

మిగతా 2లో

# తెలంగాణలో ఏ సామాజిక వర్గం ఎంత ఉందంటే?

- రాష్ట్రంలో బీసీ జనాభా 46.25 శాతం, ముస్లిం బీసీ జనాభా 10.08 శాతం
- ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం
- ఓసీ జనాభా 13.21 శాతం, ముస్లిం ఓసీ జనాభా 2.48 శాతం




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఏయే సామాజిక వర్గాలు ఎంత శాతం ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వెల్లడైంది. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్గా ఉన్న బీసీ ఉప సంఘానికి ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి సర్వే నివేదికను అందజేశారు. సర్వేలో 96.9 శాతం మంది లేదా 3.54 కోట్ల మంది పాల్గొన్నారు. 3.1 శాతం మంది

మిగతా 2లో

## మౌని అమావాస్య తొక్కిసలాటపై వీ వాంట్ ఆన్సర్..
# పార్లమెంటులో విపక్షాల ఉడుంపట్టు



న్యూఢిల్లీ : మహాకుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటపై మౌనంగా ఉండాలని విపక్షం ఎంత మాత్రమూ అనుకోవడం లేదు. వీ వాంట్ ఆన్సర్ అంటూ పార్లమెంటులో ఉడుంపట్టు పట్టారు. ఈ అంశంపై పార్లమెంటులో దుమారం రేగింది. తొక్కిసలాటపై జవాబు చెప్పాలంటూ వెల్లోకి దూసుకెళ్లారు విపక్ష ఎంపీలు. ఇందుకు యూపీ సీఎం యోగిదే బాధ్యత అనీ, ఆయన రాజీనామా చేయాలని

మిగతా 2లో

## కుంభమేళా తొక్కిసలాటపై పిల్..
# విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు



2లో

- గత నెల 13 నుంచి యూపీలోని ప్రయాగ్రాజ్లో మహా కుంభమేళా
- గత నెల 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట ఘటన
- తొక్కిసలాటలో 30 మంది మృతి
- ఈ దుర్ఘటనపై యోగి ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ సుప్రీంకోర్టులో పిల్
- అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని పిటిషర్ కు సుప్రీం సూచన

# వసంత పంచమి వేళ భక్తులతో కిక్కిరిసిపోతున్న కుంభమేళా..

మహా కుంభమేళా ఘనంగా కొనసాగుతోంది. వసంత పంచమి సందర్భంగా భక్తులు భారీ స్థాయిలో పోటెత్తుతున్నారు. ఈ రద్దీకి తగ్గట్టుగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో నిత్యం లక్షలాది మంది ప్రజలు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. అక్కడికి వీఐపీల తాకిడి కూడా బలంగానే ఉంది... ఇప్పటి వరకూ మహా కుంభమేళాకి 35 కోట్ల మంది వచ్చారని అధికారులు వెల్లడించారు. మౌని అమావాస్యతో పాటు వసంత పంచమి కారణంగా భక్తుల తాకిడి ఎక్కువగా ఉందని తెలిపారు. ఇవాళ (ఫిబ్రవరి 3వ తేదీ) ఉదయం 8 గంటల సమయానికి కేవలం ఒక్కరోజులోనే దాదాపు 62 లక్షల మంది భక్తులు మహా కుంభమేళాకు వచ్చారు. చరిత్రలో ఒక్కరోజులోనే కుంభమేళాకు ఇంత మంది ఎప్పుడూ రాలేదని చెబుతున్నారు అధికారులు. ఈ సారి రికార్డు స్థాయిలో రద్దీ నెలకొంది. మహా కుంభమేళాకి మరో 23 రోజుల సమయం ఉంది. మిగిలిన ఈ రోజుల్లో కనీసం మరో 5 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. కేవలం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు ఈ సారి ఎక్కువగా తరలి వస్తుండడం విశేషం. ఫిబ్రవరి 2వ తేదీన దాదాపు కోటి 20 లక్షల మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు.

మౌని అమావాస్య రోజున దాదాపు 8 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్టు అధికారులు వెల్లడించారు. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30వ తేదీన రెండు కోట్ల మంది భక్తులు వచ్చారు. పౌష్య పూర్ణిమ రోజున కోటి 70 లక్షల మంది హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఆ సమయంలోనే త్రివేణి సంగమంలో నదీ స్నానం చేశారు. అతి పెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా పేరు తెచ్చుకున్న మహా కుంభమేళాకు వెళ్లడం ఎంతో పుణ్యమని విశ్వసిస్తారు భక్తులు. ముఖ్యంగా ఆ సమయంలో నదీ స్నానం ఆచరించడం ఉత్తమమని భావిస్తారు. ఈ ఏడాది జనవరి 13వ తేదీన మొదలైన మహా కుంభమేళా..ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగనుంది. ఇప్పటికే ఎన్నో రికార్డులు బద్దలు కొడుతున్న ఈ ఉత్సవం..రాబోయే రోజుల్లో మరెన్నో రికార్డులు సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యోగి సర్కార్ కూడా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాట్లు చేసింది. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది.

# అయిదేళ్లలో ఆర్థికంగా పతనం: సాయం చేయలంటూ ఆర్థిక సంఘం చైర్మన్‌కు చంద్రబాబు వినతి

జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.

**ఏపీ చాలా నష్ట పోయింది..**

2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా%ొ% పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు.

**ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేలా చర్యలు..**

పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

**పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం..**

ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు. ఇక ఏపి తగిన ప్రాజెక్ట్ లు ,నిధులు మంజూరులో తమవంతు సాయం చేస్తానని పనగడియా హామీ ఇచ్చారు..

# 5 లక్షల మందితో కేసీఆర్ సభ..!!

ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. కేసీఆర్ ఆదేశాలతో ఆ పార్టీ నేతలు బహిరంగ సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని గుర్తించే పనిలో పడ్డారు. త్వరలోనే 5 లక్షల మందితో భారీ సభ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సభకు అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని గుర్తించిన తర్వాత ఏర్పాట్లు, జనం తరలింపు, ప్రజలను ప్రభావితం చేసేలా ఏయే అంశాలను ప్రస్తావించాలన్న దానిపై కేసీఆర్ పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. కాగా, ఇటీవల జగిత్యాల నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్.. 'గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా. ఎన్నో ప్రభుత్వాలను చూశా కానీ, ఇలాంటి సర్కారును ఎన్నడూ చూడలేదు.

ఏడాదిలోపే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత వచ్చింది' అని చెప్పిన విషయం తెలిసిందే. రైతు భరోసా, రుణమాఫీ, రైతు ఆత్మహత్యలు, నేతన్నలు, ఆటో కార్మికులు ప్రాణాలు తీసుకోవడం వంటివాటిపై రేవంత్ సర్కారును కేసీఆర్ నిలదీస్తారని గులాబీ శ్రేణులు చెబుతున్నాయి. కాంగ్రెస్ సర్కారు సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్న అంశంతో పాటు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఈ సభలో లేవనెత్తుతారని పేర్కొంటున్నాయి.

**తెలంగాణ బీజేపీ జిల్లా అధ్యక్షుల ప్రకటన.. 25 జిల్లాల అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ**

తెలంగాణ బీజేపీ లో సంస్థాగత ఎన్నికల సందడి మొదలైంది. పార్టీ బూత్, గ్రామ, మండల కమిటీల ఎన్నికలు పూర్తి చేసుకున్న రాష్ట్ర బీజేపీ నాయకత్వం జిల్లా కమిటీల అధ్యక్షుల ఎంపికపై దృష్టి సారించింది. ఈ మేరకు ఇవాళ మొత్తం 27 జిల్లాలకు గాను ఆ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం జిల్లా అధ్యక్షులను అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్ అధ్యక్షుడిగా లంక దీపక్ రెడ్డి, అదేవిధంగా జయశంకర్ భూపాల్‌పల్లి అధ్యక్షుడిగా నిశిధర్ రెడ్డి, కామారెడ్డి అధ్యక్షుడిగా నీలం చిన్న రాజులు, హనుమకొండ అధ్యక్షుడిగా కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ అధ్యక్షుడిగా గంట రవి కుమార్, నల్లగొండ అధ్యక్షుడిగా నాగం వర్షిత్ రెడ్డి, జగిత్యాల అధ్యక్షుడిగా రాచకొండ యాదగిరి బాబు, జనగామ– సౌడ రమేశ్, నిజామాబాద్ - దినేష్ కులాచారి, వనపర్తి– నారాయణ, మేడ్చల్ రూరల్ - శ్రీనివాస్, ఆసిఫాబాద్– శ్రీశైలం ముదిరాజ్, ములుగు - బలరాం, మహబూబ్‌నగర్ - శ్రీనివాస్ రెడ్డి, మంచిర్యాల - వెంకటేశ్వర్లు గౌడ్, పెద్దపల్లి - సంజీవ రెడ్డి, ఆదిలాబాద్ - బ్రహ్మానంద రెడ్డి, సికింద్రాబాద్ - భరత్ గౌడ్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. కాగా, మరికొన్ని జిల్లాలకు గాను అధ్యక్షుల నియామకంపై రాష్ట్ర పార్టీ ఇంచార్జీ సునీల్ బన్సల్ ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చిస్తున్నారు. ఇక రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్థానంలో కొత్తగా బీసీ వర్గాలకు ఈ పదవి ఇవ్వాలని పార్టీ నాయకత్వం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. చాలా చర్చల తరువాత పార్టీ నాయకత్వం ఈటల రాజేందర్ పేరు ఖరారు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

ఇదే సమయంలో మరో ఇద్దరు నేతలు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. అధిష్టానం నిర్ణయంలో ఎలాంటి మార్పు లేకపోతే ఈటల రాజేందర్ తెలంగాణ బీజేపీ కొత్త సారథిగా నియమితులు అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# మౌని అమావాస్య తొక్కిసలాటపై వీ వాంట్ ఆన్సర్.. పార్లమెంటులో విపక్షాల ఉడుంపట్టు

ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. తొక్కిసలాటలో చనిపోయిన వారి పేర్లు చెప్పాలనిమౌని అమావాస్య తొక్కిసలాటపై వీ వాంట్ ఆన్సర్.. పార్లమెంటులో విపక్షాల ఉడుంపట్టు%మహాకుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటపై మౌనంగా ఉండాలని విపక్షం ఎంతమాత్రమూ అనుకోవడం లేదు. వీ వాంట్ ఆన్సర్ అంటూ పార్లమెంటులో ఉడుంపట్టు పట్టారు. ఈ అంశంపై పార్లమెంటులో దుమారం రేగింది.తొక్కిసలాటపై జవాబు చెప్పాలంటూ వెల్‌లోకి దూసుకెళ్లారు విపక్ష ఎంపీలు. ఇందుకు యూపీ సీఎం యోగిదే బాధ్యత అనీ, ఆయన రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. తొక్కిసలాటలో చనిపోయిన వారి పేర్లు చెప్పాలని పట్టుబట్టాయి. అయితే కాంగ్రెస్ ఎంపీలపై స్పీకర్ ఓం బిర్లా మండిపడ్డారు. ప్రజలు మిమ్మల్ని పంపింది ప్రశ్నలు అడగాలనేగానీ.. బల్లలు విరగ్గొట్టాలని కాదు అంటూ స్పీకర్ తప్పుబట్టారు. ఇదే అంశంపై రాజ్యసభ నుంచి ప్రతిపక్షాల వాకౌట్ చేశాయి.మహాకుంభ్ జరుగుతున్న ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 2 దగ్గర జనవరి 29న రాత్రి 2 గంటల ప్రాంతంలో తొక్కిసలాట జరిగింది. అమృత స్నానం కోసం భక్తులు ఒక్కసారిగా ఎగబడడంతో రద్దీని నియంత్రించేందుకు ఏర్పాటుచేసిన బారికేడ్లు విరిగిపోయాయి. బారికేడ్ విరగడంతో పక్కనే నిద్రిస్తున్నవారిపై జనం పడిపోయారు. ఒకరిమీద ఒకరు పడిపోవటంతో చీకట్లో తొక్కిసలాట జరిగింది. ఆ గందరగోళంలో కిందపడినవాళ్లను తొక్కుకుంటూ వెళ్లిపోయారు. పరిస్థితిని నియంత్రించేసరికి 30 మందిదాకా ప్రాణాలు కోల్పోయారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో జరిగిందీ ఘటన. ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాటతో యూపీ సర్కార్‌పై విమర్శల దాడి చేస్తున్నాయి విపక్షాలు. సరైన ఏర్పాట్లు లేకపోవడం, నిర్వహణాలోపం వల్లే తొక్కిసలాట జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. మహాకుంభమేళాలో సామాన్య భక్తులకన్నాలకు ప్రాధాన్యమివ్వడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందన్నారు రాహుల్. కుంభమేళా ఏర్పాట్లను సైన్యానికి అప్పగించాలన్నారు సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్. ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించామని యోగి ప్రభుత్వం ప్రచారాన్ని ఊదరగొట్టిందన్నారు. తొక్కిసలాట ఘటనకు నైతిక బాధ్యత వహించి యోగి ఆదిత్యనాథ్ రాజీనామా చేయాలని అఖిలేష్ డిమాండ్ చేశారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నేటితో 70 వసంతాల పూర్తి

## ప్రపంచ రాతి నిర్మాణాల ప్రాజెక్టుల్లోకెల్లా ప్రథమస్థానం

ప్రపంచప్రఖ్యాతి గాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగి నేటి (డిసెంబర్ 10)తో 69 వసంతాలు పూర్తిచేసుకుంది. ఆంధ్రరాష్ట్ర అన్నపూర్ణగా రైతులపాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10న డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనకు ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు, ముత్యాల జమీందార్ మహేశ్వరప్రసాద్ ఆలోచనలు మూలంగా చెప్పవచ్చు. ప్రాజెక్టు నిర్మాణానికి వేలాది మంది శ్రమజీవుల శ్రమశక్తి, వందలాది మంది ప్రాణార్పణలు నేటికీ మరువలేనివి. ఈ ప్రాజెక్టు నిర్మాణం 1970లో పూర్తయింది. డ్యాం నిర్మాణ దశలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొట్టమొదటి చీఫ్ ఇంజనీరుగా పనిచేసిన మీర్‌జాఫర్ అలి నిబద్ధత కొనియాడదగింది. ప్రపంచ రాతినిర్మాణాల ప్రాజెక్టుల్లోకెల్లా నాగార్జునసాగర్ డ్యాం పొడవు, ఎత్తుల్లో ప్రథమస్థానంలో ఉండడం విశేషం! నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ఇది 285 చ.కి.మీ. విస్తీర్ణం కలిగి 408 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని కలిగివుంది. గత 44 ఏళ్లుగా వచ్చిన వరదలకు రిజర్వాయర్‌లో పూడిక చేరడంతో సాగర్‌లో నీటి నిల్వ సామర్థ్యాన్ని 312 టీంఎసీలుగా ప్రభుత్వం నిర్ధారించింది. అంటే సుమారు 96 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని రిజర్వాయర్ కోల్పోయింది.

జవహర్ కెనాల్ కుడికాలువకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబర్ 10న శంకుస్థాపన చేశారు. అనంతరం ఈకాలువకు అ ప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న నీటిని విడుదలచేసి జాతికి అంకితమిచ్చారు. దీనిని జవహర్ కెనాల్ అని పిలుస్తారు. ఈ కాలువ గుంటూరు, ప్రకాశం జిల్లా లో సుమారు 203కి.మీ. ప్రవహిస్తూ రైతన్నల ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది. ఈ కాలువ కింద 11.74 లక్షల ఎకరాలకు నీరందుతోంది. ఈ కాలువ కింద ఆయకట్టును 22 బ్లాకులుగా విభజించారు. వీటికి 9 బ్రాంచ్ కెనాల్స్ కలిగి 5342 కి.మీ. పంటలకు నీటిని అందిస్తోంది. దీనికితోడు ఫీల్డ్‌చానల్స్ ద్వారా 14,400 కి.మీ. పంటలకు నీరు అందుతోంది.

లాల్‌బహదూర్ కెనాల్ జై జవాన్.. జై కిసాన్ అని నినాదించిన మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జ్ఞాపకార్థం సాగర్ ఎడమ కాలువకు లాలా బహదూర్ కెనాల్ అని నామకరణం చేశారు. ఈ కాలువకు 1959లో అప్పటి రాష్ట్ర గవర్నర్ భీమ్‌సేన్ సచార్ శంకుస్థాపన జరుపగా కుడి కాలువతోపాటే ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీటిని అందిస్తోంది. మొత్తం 297కి.మీ. పరిధిలోని పొలాలకు సాగునీరు అందుతోంది. దీనికున్న 7బ్రాంచ్ కాలువల ద్వారా 7722 కి.మీ., ఫీల్డ్ చానల్స్ ద్వారా 9654 కి.మీ. పంట పొలాలను సస్యశ్యామలం చేస్తుంది. వీటికితోడు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలయ్యే నీటితో కృష్ణాడెల్టా ప్రాంత రైతులకు పంట లు పండించేందుకు ఉపయోగకరంగా ఉంది.

జలవిద్యుత్కేంద్రాలు నాగార్జునసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుగా సేద్యపు నీటినే కాకుండా జలవిద్యుదుత్పత్తి చేసే కేంద్రంగా కూడా ప్రాధాన్యం పొందింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై నిర్మించిన 410 మెగావాట్ల ప్రధాన జలవిద్యుత్కేంద్రం, కుడి కాలువపై 90 మెగావాట్ల జలవిద్యుత్కేంద్రం, ఎడమ కాలువపై 60మెగావాట్ల జలవిద్యుత్కేంద్రాలను నిర్మించారు. వీటికితోడు కుడికాలువపై హైడల్ పవర్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ రాష్ట్రంలో సాగు, తాగునీటితోపాటు విద్యుత్ కొరతను కూడా తీరుస్తోంది. అందుకే దీనిని బహుళార్థ సాధక ప్రాజెక్టు అని కూడా అంటారు.

ప్రపంచ పర్యాటక కేంద్రంగా... నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక కేంద్రంగా కూడా పేర్గాంచింది. కృష్ణానది లోయలో మహాయాన బౌద్ధమత విస్తరణకు ఆచార్య నాగార్జునుడు నెలకొల్పిన యూనివర్సిటీ ప్రపంచంలో బౌద్ధ మత వ్యాప్తికి ఎంతో దోహదం చేసింది. క్రీస్తు శకం రెండవ శతాబ్దంలోని శాతవాహన కాలంనాటి జీవనశైలి, మూడవ శతాబ్దం నాటి ఇక్ష్వాకుల రాజధానిగా విజయపురి ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలోని ఏకైక ఐలాండ్ మ్యూజియంగా ఉన్న నాగార్జునకొండ, అనుపు, ఎత్తిపోతల, ప్రధాన జలవిద్యుత్కేంద్రాలను, కుడి, ఎడమ కాలువలను, మోడల్ డ్యాంను చూసేందుకు ప్రతిరోజూ వందలాది మంది దేశవిదేశీ పర్యాటకులు నాగార్జునసాగర్ రావడంతో ఇది ప్రపంచ పర్యాటక కేంద్రంగా భాసిల్లుతోంది.

**నాగార్జున సాగర్ ప్రాజెక్టు .....**

10 వేల మంది కూలీల ప్రాణ త్యాగం..
కొన్ని వేల మంది నిరంతర కృషి..
తెలుగుజాతి స్వప్నసాకారం..
నల్గొండ ల వరం...
ప్రపంచంలో నే మానవ నిర్మిత రాతి కట్టడం...

నాగార్జున సాగర్. కృష్ణా నదిపై నిర్మించబడ్డ ఆనకట్టల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అతి పెద్దది. ఇది ఒక బహుళార్థసాధక ప్రాజెక్టు. తెలంగాణలో నల్గొండ జిల్లా నందికొండ వద్ద నిర్మించిన ఈ ఆనకట్టను మొదట్లో చనందికొండ ప్రాజెక్టు అని పిలిచేవారు. ఈ ప్రాంతానికున్న చారిత్రక ప్రాధాన్యం వలన ఈ ప్రాజెక్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని పేరుపెట్టారు. నందికొండ గ్రామం నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో ఉంది. ప్రాజెక్టు నిర్మాణానంతరం నాగార్జునసాగర్‌గా ప్రసిద్ధి చెందింది.

నాగార్జునసాగర్ పట్టణము మూడు భాగములుగా విభజించబడింది. ఆనకట్టకు దక్షిణాన విజయపురి సౌత్ (వీ.పీ.సౌత్) (గుంటూరు జిల్లా), ఆనకట్ట దాటిన వెంటనే ఉత్తరాన పైలాన్ (నల్గొండ జిల్లా), ఉత్తరాన కొండ మీద హిల్ కాలనీ (నల్గొండ జిల్లా) ఉన్నాయి...

**సాగర్ డ్యామ్ విశేషాలు... :-**

మొత్తం రాతి కట్టడం పొడవు - 4,756 అడుగులు
ఎడమ వ్కెపు మట్టికట్ట పొడవు - 8,400 అడుగులు
కుడి వ్కెపు మట్టి కట్ట పొడవు - 2,800 అడుగులు
మొత్తం ఆనకట్ట పొడవు - 15,956 అడుగులు
రేడియల్ క్రస్ట్ గేట్లు - 26
ఒక్కొక్క దాని ఎత్తు, పొడవు - 4,445 అడుగులు
గరిష్ఠ నీటి మట్టం - 590 అడుగులు
డెడ్ స్టోరేజీ లెవల్ - 490 అడుగులు
సాగర్ వద్ద సముద్ర మట్టం - 246 అడుగులు
స్పిల్‌వే వరకు డ్యామ్ ఎత్తు - 546 అడుగులు
రిజర్వాయరు వ్కెశాల్యం - 110 చదరపు మైళ్ళు

# ముందే మొదలైన వేసవి..

వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముందుగానే వేసవి వచ్చేసిందా అన్నట్టుగా ఉంటోంది వాతావరణం. ఇవి పగటి పూట ఉష్ణోగ్రతలు కాగా..తెలంగాణ వ్యాప్తంగా రాత్రి పూట 12 నుంచి 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. హైదరాబాద్ విషయానికే వస్తే%ొ%కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 నుంచి 23 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. వాతావరణ మార్పులకు ఇదే ఉదాహరణ అని అధికారులు చెబుతున్నారు.దఅయితే..కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరో మూడు రోజుల వరకూ 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చే మూడు రోజుల పాటు వాతావరణం పొడిగానే ఉంటుందని తెలిపారు.

హైదరాబాద్ వెల్లడించిన వివరాల ప్రకారం..ఉదయం పూట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముంది. మూడు రోజుల్లో వాతావరణంలో మరిన్ని మార్పులు చూస్తామని అధికారులు తెలిపారు. ఇక తెలంగాణ వెదర్‌మేన్ కూడా హైదరాబాద్‌లో వాతావరణ మార్పులకు సంబంధించి ఓ పోస్ట్ పెట్టాడు. గుడ్‌బై వింటర్స్ అంటూ పోస్ట్ చేశాడు. ఫిబ్రవరి 1 నుంచి 12వ తేదీ వరకూ వాతావరణం పొడిగానే ఉంటుందని, రానురాను పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని చెప్పాడు. కాకపోతే..రాత్రి పూట మాత్రం కొంత వరకూ చలి ఉండే అవకాశముందని, క్రమంగా అది కూడా తగ్గిపోతుందని వివరించాడు. ఇప్పటికే ఆ తేడా తెలుస్తోంది.

సాయంత్రం చల్లగాలి తీవ్రంగా ఇబ్బంది పెట్టేది. కానీ..కొద్ది రోజులుగా అది తగ్గిపోయింది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..తెలంగాణ వ్యాప్తంగా అప్పుడే విద్యుత్ డిమాండ్ పెరిగిపోయింది. సాధారణంగా మార్చి నెల నుంచి ఈ డిమాండ్ మొదలవుతుంది. కానీ ఈ సారి ముందుగానే ఫిబ్రవరి నుంచే వినియోగం పెరగడంతో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది.

# 'కేజ్రీవాల్ జీ, యమునా నది నీళ్లు తాగి చూడండి..

ఆసుపత్రిలో చేరాల్సిందేననే చెబుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ కు, ప్రధాని నరేంద్ర మోదీకి తేడా లేదని, ఇద్దరూ ఒకటేనని రాహుల్ ఆరోపించారు. ఇటు ఆప్ లో, అటు బీజేపీలో.. రెండు పార్టీలు కూడా దళితులను దూరం పెడతాయని, పార్టీ అగ్ర నాయకత్వంలో ఒక్క దళితుడికీ చోటు లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆప్ లో చూసుకున్నట్లయితే కేజ్రీవాల్ సహా తొమ్మిది మంది పేర్లు మాత్రమే వినిపిస్తాయని, అందులో ఒక్కరు కూడా దళిత వర్గానికి చెందిన వారు లేరని విమర్శించారు. మోదీకి, కేజ్రీవాల్ కు మధ్య ఉన్న తేడా కేవలం ఒక్కటేనని, మోదీ ఓపెన్ గా మాట్లాడతారు కేజ్రీవాల్ మౌనంగా ఉంటారని చెప్పారు. అవసరమైన సందర్భాలలో కూడా కేజ్రీవాల్ బయటకు వచ్చి మాట్లాడరని రాహుల్ మండిపడ్డారు.

ఢిల్లీ ఎన్నికలు ఐకమత్యానికి, ద్వేషానికి మధ్య జరుగుతున్న పోరాటమని రాహుల్ గాంధీ చెప్పారు. రెండు పార్టీలు, రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పోరాటమని వివరించారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో ద్వేషాన్ని వెదజల్లే బీజేపీకి, ఐకమత్యంతో ప్రేమను పంచే కాంగ్రెస్ పార్టీకి మధ్య పోరు అని చెప్పారు. ప్రస్తుతం పదవిలో ఉన్నారు కాబట్టి మోదీ పేరు చాలాచోట్ల వినిపిస్తోందని, పదవి నుంచి దిగిపోయాక ఎవరూ ఆయనను తలుచుకోరని రాహుల్ చెప్పారు. మహాత్మా గాంధీ, గాడ్సేలలో ఎవరూ గాడ్సేను తలుచుకోరని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# తెలంగాణ బీజేపీ జిల్లా అధ్యక్షుల ప్రకటన..

## 25 జిల్లాల అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ

మేడ్చల్ రూరల్ - శ్రీనివాస్, ఆసిఫాబాద్– శ్రీశైలం ముదిరాజ్, ములుగు - బలరాం, మహబూబ్‌నగర్ - శ్రీనివాస్ రెడ్డి, మంచిర్యాల - వెంకటేశ్వర్లు గౌడ్, పెద్దపల్లి - సంజీవ రెడ్డి, ఆదిలాబాద్ - బ్రహ్మానంద రెడ్డి, సికింద్రాబాద్ - భరత్ గౌడ్ అధ్యక్షులుగా నియమితులయ్యారు.

కాగా, మరికొన్ని జిల్లాలకు గాను అధ్యక్షుల నియామకంపై రాష్ట్ర పార్టీ ఇంచార్జీ సునీల్ బన్సల్ ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి లు కేంద్ర నాయకత్వంతో చర్చిస్తున్నారు. ఇక రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్థానంలో కొత్తగా బీసీ వర్గాలకు ఈ పదవి ఇవ్వాలని పార్టీ నాయకత్వం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. చాలా చర్చల తరువాత పార్టీ నాయకత్వం ఈటల రాజేందర్ పేరు ఖరారు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇదే సమయంలో మరో ఇద్దరు నేతలు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. అధిష్టానం నిర్ణయంలో ఎలాంటి మార్పు లేకపోతే ఈటల రాజేందర్ తెలంగాణ బీజేపీ కొత్త సారథిగా నియమితులు అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# తెలంగాణలో ఏ సామాజికవర్గం ఎంత ఉందంటే?

లేదా 16 లక్షల మంది సర్వేకు అందుబాటులో లేకుండా దూరంగా ఉన్నారు.ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో బీసీ జనాభా 46.25 శాతంగా ఉంది. ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ఓసీలు 15.79 శాతం ఉన్నారు. సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం, తెలంగాణలో మొత్తం 1,15,79,457 కుటుంబాలు ఉన్నాయి. ఈ సర్వేలో 1,12,15,134 (96.4 శాతం) కుటుంబాలు పాల్గొన్నాయి. సర్వేకు దూరంగా 3,64,323 (3.1 శాతం) కుటుంబాలు ఉన్నాయి. సర్వేలో 3,54,77,554 కోట్ల జనాభా పాల్గొంది. సర్వేకు దూరంగా 16,00,000 మంది ఉన్నారు.

జనాభాలో పురుషులు 1,79,21,183 (50.51 శాతం) మంది, మహిళలు 1,75,42,597 (49.45 శాతం) మంది ఉండగా, థర్డ్ జెండర్ 13,774 (0.04 శాతం) మంది ఉన్నారు.

సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ జనాభా 1,64,09,179 (46.25 శాతం), ఎస్సీ 61,84,319 (17.43 శాతం), ఎస్టీ 37,05,929 (10.45 శాతం), ఓసీ 47,21,115 (13.21 శాతం), ముస్లిం బీసీ 35,76,588 (10.08 శాతం), ముస్లిం ఓసీ జనాభా 8,80,424 (2.48 శాతం) ఉన్నారు.

# కుంభమేళా తొక్కిసలాటపై పిల్...

## విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు

గత నెల 13 నుంచి యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతున్న విషయం తెలిసిందే. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళా ఈ నెల 26 వరకు కొనసాగనుంది. అయితే, గత నెల 29న (బుధవారం) తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మౌని అమావాస్య సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు.

దీంతో ఈ దుర్ఘటనకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేశారు. కాగా, దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ పిల్ ను స్వీకరించడానికి నిరాకరించింది. ఇది ఒక దురదృష్టకర సంఘటనగా సుప్రీంకోర్టు పేర్కొంది. అలాగే పిల్ వేసిన న్యాయవాదికి కూడా సూచనలు చేసింది. అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది. అటు ఈ తొక్కిసలాట ఘటనపై స్పందించిన యూపీ ప్రభుత్వం... మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించింది. అయితే, ఈ ఘటనపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ఇందులో భాగంగా ఈ ఘటనపై పార్లమెంట్‌లో విచారణ జరపాలని, మృతుల సంఖ్యపై పూర్తి సమాచారాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు పార్లమెంట్‌లో నిరసనకు సైతం దిగాయి.

సత్యమేవ జయతే



## దేవాలయ 25వ వార్షికోత్సవంలో పట్నం మహేందర్ రెడ్డి తో కూన శ్రీశైలం గౌడ్



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, మహదేవపురంలో శ్రీమాత యోగాన్నపూర్ణేశ్వరి దేవాలయం 25వ వార్షిక మహెూత్సవంలో తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల మధ్య యోగాన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గుడి ఫౌండర్ జగన్ గురూజీ దేవాలయ ట్రస్ట్ సభ్యులు,స్థానిక నాయకులు,భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు12 లక్షల వరకు జీఎస్టీ మినహాయింపు నిర్ణయం హర్షించదగినది....

### బిజెపి మాజీ మండలాధ్యక్షుడు పలుగు గోవర్ధన్ రెడ్డి...



**సత్యమేవ జయతే – గుమ్మడిదల**

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో 12 లక్షల వరకు జిఎస్టి మినహాయింపు నిర్ణయం హర్షించదగిందని సోమవారం బిజెపి మండల మాజీ అధ్యక్షుడు పలుగు గోవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించినప్పటికీ కేంద్ర ప్రభుత్వాన్ని పనిగట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అభాష్పాలు చేయడనికి ప్రయత్నిస్తుందని తెలంగాణ సమాజం అన్ని గమనించుకుంటూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులను పరిగణంలోకి తీసుకొని రానున్న మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ సంఖ్యలో విజయ డంక మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు

### కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్షకు కాంగ్రెస్ పార్టీ నిరసన!



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని టిపిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ గౌడ్ గారి పిలుపు మేరకు నర్సాపూర్ పట్టణంలో భారీ ధర్నా నిర్వహించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తాలో జరిగిన ఈ నిరసనలో భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ "తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోంది. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. బీజేపీ ఎంపీలు ఇప్పటికైనా తెలంగాణకు గళమెత్తాలి!" అని వ్యాఖ్యానించారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు గౌడ్ గారు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి గారు, ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్లపై కోతులకు ఆహారం వేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

### ఎఫ్ఎస్ఓ ఎండి హుస్సేన్...

**సత్యమేవ జయతే – గుమ్మడిదల**

గుమ్మడిదల నర్సాపూర్ ప్రధాన రహదారిపై కోతులకు ఆహారం వేస్తూ ప్రమాదాలకు కారకులవుతున్న వారిపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి హుస్సేన్ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సోమవారం ఎఫ్ఎస్ఓ ఎండి హుస్సేన్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రధాన రహదారి గుమ్మడిదల నర్సాపూర్ ఎన్ హెచ్ 765 రోడ్డుపై జరుగుతున్నటువంటి ప్రమాదాలు కోతులు అడ్డం వచ్చి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయమై సంబంధిత జిల్లా ఫారెస్ట్ అధికారుల ఆదేశానుసారం ఎవరైనా కోతులకు ఆహారం వేస్తున్నట్లు కనబడిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ 5000 వేల జరిమానా విధించనున్నామని హెచ్చరించారు సామాన్య ప్రజల ప్రాణాలు పోతున్న విషయాన్ని పరిగణంలోకి తీసుకుంటూ జిల్లా ఫారెస్ట్ అధికారుల ఆదేశానుసారం ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని హెచ్చరించారు

# డబ్బులు కట్టకపోతే.. నేనేమైనా నీ మొగుడినా..?

**పిన్ కేర్" ఫైనాన్స్ సిబ్బంది దబాయింపులి**

**-ఫైనాన్స్ డబ్బులు కట్టని మహిళకు బెదిరింపులులి**

**-క్షమాపణ చెప్పేవరకు ఒక్క రూపాయి కూడా గ్రామంలో ఎవరు ఫైనాన్స్ చెల్లించమంటూ స్థానికుల అల్టిమేటం**




**సత్యమేవ జయతే -షాద్ నగర్** గ్రామాల్లో మహిళ ఆర్థిక ప్రగతి కోసం రుణాలు మంజూరు చేస్తామని గ్రామాల్లో అడుగుపెట్టి ఆ తర్వాత వారికి రుణాలు ఇచ్చి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ ఫైనాన్స్ ముసుగులో మహిళలకు జరుగుతున్న వేధింపుల గురించి వింటే మాత్రం ఆశ్చర్యం వేస్తుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన
ఓ మహిళ పిన్ కేర్ అనే ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకుంది. అయితే ఇటీవలే నెలరోజుల క్రితం సదరు మహిళా భర్త చనిపోయాడు. ఫైనాన్స్ కట్టలేని పరిస్థితిలో ఆమె ఆర్థిక పరిస్థితి బాగోలేదు. పిన్ కేర్ సంస్థకు చెందిన సిబ్బంది అరుణ్ అనే వ్యక్తి డబ్బులు కావాలని చెప్పగా ఆమె ఆర్థిక పరిస్థితి గురించి వివరించింది అయితే సదరు వ్యక్తి అరుణ్ డబ్బులు ఇవ్వకపోతే నీ డబ్బులు నేను కట్టడానికి నేనేమైనా నీ మొగుడినా..? అంటూ దబాయించాడు. అంతటితో ఆగకుండా ఆగ్రహంగా అనేక బూతు మాటలు తిట్టాడని మహిళా రోధించింది. ఈ విషయం ఇరుగుపొరుగు వారికి చెప్పడంతో వారు పిన్ కేర్ సంస్థతో మాట్లాడారు. డబ్బుల కోసం రాత్రింబవళ్లు గ్రామానికి వచ్చి వసూలు చేసుకుని వెళ్తుంటారని అలాంటి సమయంలో మంచి మర్యాదగా అడిగితే బాగుంటుందని మహిళల పట్ల ఇంత దురుసుగా వేధింపుల పరంగా చేస్తే ఎలా అని నిలదీస్తున్నారు. తప్పుగా మాట్లాడిన సిబ్బంది వచ్చి క్షమాపణ చెబితే సరిపోతుందని లేకపోతే తమ గ్రామం నుండి తీసుకున్న రుణాలకు ఒక డబ్బు కూడా చెల్లించేది లేదని భీష్మించుకుకూర్చున్నారు. సదరు సంస్థ మేనేజర్ మాత్రం అతనితో క్షమాపణ పత్రం రాయించుకున్నాం అతన్ని ఇక్కడి నుండి పంపించామంటూ చేతులు దులుపుకుంటున్నాడని ఈ విషయం తెలుసుకున్న తర్వాత గ్రామస్తులు తమ ఆగ్రహాన్ని ఇంకా ప్రదర్శిస్తూనే ఉన్నారు. తప్పు చేసినవాడు రావాలి క్షమాపణ నేరుగా చెప్పాలి అని డిమాండ్ చేస్తున్నారు..

# క్రీడా మైదానాలను ఏర్పాటుచేసి స్పోర్ట్స్ హబ్ గా మారుస్తాం ఎమ్మెల్యే




**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్లోని సెయింట్ మోసెస్ హైస్కూల్ వేదికగా కుత్బుల్లాపూర్ మండలం స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ – 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,సీనియర్ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మారెడ్డి హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే మానసిక పరిపక్వతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభ సూచికగా బెలూన్లను గాలిలోకి వదలడంతో పాటు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి, నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అసిస్టెంట్ ఎంఈవో రమేష్, స్టేట్ ప్రెసిడెంట్ ఎస్. ఎన్.రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ముంతాజ్ అలీ, గిరి, రాజు, చైర్మన్ శివయ్య, ప్రెసిడెంట్ సీహెచ్.మహేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్షకు కాంగ్రెస్ పార్టీ నిరసన!









**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని టిపిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ గౌడ్ గారి పిలుపు మేరకు నర్సాపూర్ పట్టణంలో భారీ ధర్నా నిర్వహించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తాలో జరిగిన ఈ నిరసనలో భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ "తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోంది. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. బీజేపీ ఎంపీలు ఇప్పటికైనా తెలంగాణకు గళమెత్తాలి!" అని వ్యాఖ్యానించారుఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు గౌడ్ గారు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి గారు, ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి....




### డాక్టర్ మధుకర్...

**సత్యమేవ జయతే – గుమ్మడిదల** గుమ్మడిదల మండల ప్రజలు 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ తెలిపారు గతంలో 108 అంబులెన్సు గుమ్మడిదల మండలానికి లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని ప్రభుత్వం గుమ్మడిదల మండలానికి 108 ను కేటాయించిందని సూచించారు ఎలాంటి ఆపదలు వచ్చినా 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు డాక్టర్ శ్రీనివాసరావు వైద్య సిబ్బంది తదితరులున్నారు

# కార్మిక శాఖ అధికారులు మధ్యాహ్నం 2 అయిన విధులకు డుమ్మా






**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయం అధికారులు మధ్యాహ్నం 2 గంటలయినా విధులకు హాజరుకాలేరు. ఉదయం 10:30 నిమిషాలకు విధులకు రావాల్సిన సహాయ కార్మిక అధికారి గిరిరాజు,జూనియర్ అసిస్టెంట్ సాయిలు సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు కూడా కార్యాలయానికి రాలేరు.వీళ్లిద్దరు చుట్టం చూపుగా విధులకు రావడం వల్ల వివిధ పథకాల లబ్దిదారులు,కొత్త లేబర్ కార్డ్ దరఖాస్తు దారులు నెలలు,రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కార్యాలయంలో కేవలం అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రమే ప్రతిరోజు దర్శనమిస్తున్నారు.ఈ విషయం జిల్లా అధికారులతో మాట్లాడుదామని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా రాష్ట్ర కమిషనర్ జోక్యం చేసుకొని స్థానిక కార్యాలయం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ దే విజయం





### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ దే విజయం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్

**సత్యమేవజయతే మెదక్** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని బీజేపీ నూతన జిల్లా అధ్యక్షులు రాధామల్లేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయానికి మొదటి సరిగా వచ్చిన అయన విలేకర్లతో మాట్లాడారు.పార్టీలో భేదాభిప్రాయాలు రాకుండా అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. కేవలం ఐదెండ్ల క్రితమే బిజెపిలో చేరడం జరిగిందని కానీ తన కృషిని గుర్తించి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తనకు ఈ పదవిని అప్పగించారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అందరిని కలుపుకొని పోయి కలిసికట్టుగా పనిచేసే బిజెపి పార్టీ విజయానికి కృషిచేస్తానని తెలిపారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.తనకిచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు గత రెండు పర్యాయాలు మెదక్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపి అనంతరం ఇప్పుడు పనిచేసే నూతన అధ్యక్షుని కూడా తన వంతు సహకారం అందిస్తారని తెలిపారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు కూడా సహకారం అందించాలన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శులు బచ్చురాజు పల్లి శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, జిల్లా నాయకులు నల్లాల విజయ్, సతీష్,వెలముల సిద్దిరాములు, బెండ వీణ, అది శ్రీను,సంతోష్ కుమార్, బైండ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేపీ పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయండి : డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి









కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లొ ప్రవేశపెట్టిన బడ్జెట్ లొ తెలంగాణ రాష్ట్రనికి తీవ్ర అన్యాయం జరిగిందనీ, బీజేపీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు వెంటనే రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీస్కొని రావాలని తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం శోచనీయం అని నిరసనగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ. అర్ధ.
సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు . రామ్మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిధిగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలొ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### స్థానిక బుర్హాన్ పురంలోనూతనంగా ఏర్పాటు చేసిన తేజస్ మిల్క్ ఏజెన్సీ ను సంయుక్తంగా ప్రారంభించిన కార్పొరేటర్శీలంశెట్టి రమా వీరభద్రం, ఎక్స్ కార్పొరేటర్ తోటరామారావు!





**సత్యమేవ జయతే – ఖమ్మం** ఖమ్మం : నేడు స్థానిక బుర్హాన్ పురం ప్రాంతంలోని రోడ్ నెంబర్ 6 లో నూతనంగా వీ.ఎన్.ఆర్ కంపెనీ ప్రొడక్ట్స్ తో సంస్థ యజమాని కట్టా గురవయ్య తేజస్ మిల్క్ పార్లర్ ను డివిజన్ కార్పొరేటర్ శీలం శెట్టి రమా వీరభద్రం, తోట రామారావు గారు సంయుక్తంగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభం అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల నిత్యావసరాల్లో పాలు,పెరుగు ఎంతో ముఖ్యమని! కావున ప్రజలకు నాణ్యమైన మిల్క్ ప్రొడక్ట్స్ అందించి ఈ వ్యాపారంలో మీరు ఉన్నత స్థానాన్ని పొందాలని సంస్థ యజమానికి తెలియజేస్తూ అభినందించటం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీ.ఎన్.ఆర్మిల్క్ ప్రొడక్ట్స్ సంస్థ ప్రతినిధులు, ఎక్స్ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, స్థానిక ప్రజలు మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## టీచర్ నరేందర్ రెడ్డి తో ప్రాణహాని ఉంది ఇల్లీగల్ చిట్టీల దందా పై విచారణ జరపాలి వ్యాపారి తోట లింగమూర్తి

**సత్యమేవ జయతే:మెదక్** టీచర్ నరేందర్ రెడ్డి అలియాస్ చిట్టీల నరేందర్ రెడ్డి తో నాకు ప్రాణహాని ఉందని వ్యాపారి తోట లింగమూర్తి తెలిపారు. సోమవారం నరేందర్ రెడ్డి ఇల్లీగల్ చిట్టీల దందా పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డిఈఓ లకు వేర్వేరుగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ చిట్టీల నరేందర్ రెడ్డి వద్ద తాను చిట్టీలువేశానని, తనతో పాటు తనకు తెలిసిన వారందరిని చిట్టీలు వేయించానన్నారు. తనకు రూ 4కోట్ల పైచిలుకు డబ్బులు రావాల్సిఉందన్నారు. డబ్బులడిగితే నీకెక్కడివి డబ్బులు ఇచ్చేవి... నువ్వే నాకు డబ్బులు ఇవ్వాల్సి ఉందని నరేందర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల మెదక్ పట్టణంలోని నా షాపు అయినా రామలింగేశ్వర ట్రేడర్స్ పై నరేందర్ రెడ్డి అతని అనుచరులు వీరంగం సృష్టించి షాపు లో సిసి కెమెరాలు, ఇతర వస్తులు ధ్వంసం చేశారన్నారు. మా సొంత మండలంలోని కామారం గ్రామంలో మా కుటుంబ సభ్యుల వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి కడీలు ధ్వంసం చేయించారన్నారు.రెండు సంఘటనలపై పోలీసులకు సైతం పిర్యాదు చేసినట్లు అయన తెలిపారు.టీచర్ ఉద్యోగం చేయకుండా నరేందర్ రెడ్డి కి చిట్టీల పైనే ధ్యాస ఉంటుందని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా నరేందర్ రెడ్డి ఇల్లీగల్ గా చిట్టీలు నడుపుతూ కోట్ల రూపాయలకు పడగలేత్తారని విమర్శించారు. చిట్టీ డబ్బులు అడిగిన ప్రతి ఒక్కరిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేందర్ రెడ్డి బాధితులు జిల్లాలో ఎంతో మంది ఉన్నారన్నారు. చిట్టీల విషయమై గతంలో అతనిపై పోలీస్ కేసులున్నాయన్నారు. తనకు రావాల్సిన డబ్బుల కోసం న్యాయ పరంగా కోర్టులో కొట్లాడుతున్నానని, నరేందర్ రెడ్డి మాత్రం భౌతిక దాడులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ఆయనతో నాకు ప్రాణహాని ఉందని జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఈఓ లు జోక్యం చేసుకొని చట్టరీత్యా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు.తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని లింగమూర్తి విజ్ఞప్తి చేశారు.

## గన్ మెన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 50,000 ఆర్థిక సహాయం అందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్ పల్లి మండలం బల్కాపూర్ కు చెందిన ముత్తంగి శ్రీనివాస్ (28) వికారాబాద్ ఏఆర్ కానిస్టేబుల్ ప్రస్తుతం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గన్ మెన్ గా పనిచేస్తున్నారు. కొండకల్ గ్రామం నుండి వెలిమెల వరకు తన బైక్ పై వెళుతుండగా, వెలిమెల తండా గ్రామం శివారు వద్దకు చేరుకోగానే, అకస్మాత్తుగా ఒక అడవి పంది రోడ్డుకు అడ్డంగా వచ్చింది. ఒక్కసారిగా శ్రీనివాస్ రోడ్డు పక్కన పడి గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు, ఈ..విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పటాన్చెరు గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి కి చేరుకున్నారు, మీడియా సమావేశంలో మాట్లాడుతూ గన్ మెన్ నాతో సహితంగా ఉండేవాడు నా దగ్గర గత నాలుగు సంవత్సరాలు నుంచి నా దగ్గర గన్ మెన్ పని చేస్తున్నాడు.. సమయపాలనకు వచ్చి అందరితో సన్నిహితంగా ఉంటూ తన డ్యూటీ తాను చేసుకునేవాడు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే...







వికారాబాద్ మండలం వెంకటాపూర్ తాండాలో జరిగిన శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని మాత మరియు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18వ వార్షిక మహోత్సవంలో పాల్గొని తరువాత అనంతగిరిపల్లి లోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. ప్రారంభించారు.

## కేంద్ర బడ్జెట్ వల్ల మన రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఖేడ్ శాసనసభ్యులు విమర్శించారు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** సంగారెడ్డిలో సోమవారం నాడు జరిగిన ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి గుండు సున్నా ఇచ్చిందని నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు రూపాయలు కోట్లలో తెలంగాణ రాష్ట్రం పన్నులు కడుతున్న కేంద్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరత్తలేదన్నారు వాళ్ళు మనకు ఇచ్చింది ఏమీ లేదన్నారు అలాగే విభజన హామీలను కూడా తుంగలో తొక్కిందని తీవ్రస్థాయిలో విమర్శించారు మన రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా కూడా రాష్ట్రానికి వాళ్లు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు ఎన్డిఏ ప్రభుత్వం వల్ల ఒక్క ప్రాజెక్టు వచ్చింది లేదు ఒక రూపాయి తెచ్చే దమ్ము లేదు అని తీవ్ర స్థాయిలో విమర్శించారు

## నూతన గృహప్రవేశం కార్యక్రమం లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్



**సత్య మేవ జయతే బిమనూర్** నారాయణాఖేడ్ నియోజికవర్గం మనూర్ మండల్ మైకోడ్ గ్రామానికి చెందిన నందప్ప గారు నారాయణాఖేడ్ మున్సిపల్ లో నూతన గృహప్రవేశం కార్యక్రమం లో లిరాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్ గ పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు వారితో శరణప్ప, అమర్,మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పటేల్, నారాయణాఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్, జగన్ తదితరులు కలరు

## నూతన డీసీసీ బ్యాంక్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్



సత్య మేవ జయతేబిమనూర్ నారాయణ ఖేడ్నారాయణాఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మున్సిపల్ లో డీసీసీ బ్యాంక్ నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం లో లిఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ పాల్గొని బ్యాంక్ మేనేజర్ కలిసి అభినందనలు తెలిపాడం జరిగింది తధానతారం నియోజికవర్గం ప్రజలకు రైతులకు మంచి సేవలు అందిచలని కోరారు వారితో కొండల్ రెడ్డి తదితరులు కలరు

# ప్రజావాణి సందర్భంగా వినతుల వెల్లువ

సత్యమేవ జయతే –అదిలాబాద్ ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరెట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు అధికసంఖ్యలో పాల్గొని వారి సమస్యలను దరఖాస్తు రూపం లో కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందించారు. వివిధ శాఖలకు సంబంధించి , డి ఆర్ డి ఓ, డిపిఓ, డి డబ్ల్యు ఓ, ఉపాధి, వ్యవసాయం, రెవెన్యూ, తదితర 78 దరఖాస్తులు వచ్చాయని, సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందించి తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అర్ డి వో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీం, పోలీస్ అక్క.

**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్లా**

రాజన్న సిరిసిల్లా : జిల్లాలోని విద్యాసంస్థలలో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు.

గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు,08 పెట్టి కేసులు నమోదు.

వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 ,లేదా పోలీస్ అక్కకు పిర్యాదు చేయండి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్., గారు.

జిల్లాలో మహిళల ,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం, పోలీస్ అక్క లు విస్తృతంగా అవగాహన



కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పొక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది.

గడిచిన నెల రోజుల వ్యవధిలో పోలీస్ అక్క అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యాసంస్థలలో 134 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో విద్యార్థిని,మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 03 కేసులు,08 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం

## బీసీ కురుబలు కులగణ సర్వేలో మేము ఎస్సిలమనీ, మాదాసికురువ, మాదారి కురువ లమని ఆక్రమంగా వ్రాయించుకున్న వాటిని రిజెక్ట్ చేయాలి, మరొక్క సారి వారి సామాజిక, ఆర్థిక పరిస్థితిని విచారణ చేయండి, జీవో 19 రద్దు చేయాలి



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల్ : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్, సంఘం నాయకులు వినతి పత్రం అందజేత

జోగులాంబ గద్వాల జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుబలు ప్రభుత్వం చేపట్టిన సామజిక కులగణ సర్వేలో మేము మాదాసి కురువ మాదారి కురువలమని మేము ఎస్సిలమనీ అక్రమంగా వ్రాయించుకోవడం జరిగింది ఈ ప్రాంతంలో వారు లేరని 2017 లోనే అప్పటి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ టీకే శ్రీదేవి గారు పూర్తి విచారణ చేసి ఈ ప్రాంతంలో వారు లేరని ప్రొసీడింగ్స్ ధ్రువీకరించి ప్రభుత్వానికి పంపడం జరిగింది, కానీ కొంతమంది అక్రమంగా ప్రభుత్వ అధికారులను తప్పు త్రోవ పట్టించిఎస్సీల విద్యా, ఉద్యోగ, రాజకీయ ప్రయోజనాలు అక్రమంగా దొడ్డి దారిన పొందాలని కుట్ర చేసి ఆక్రమంగా జీవో 19 తీసుకురావడం జరిగింది, వీరు గ్రామాలలో సామాజికంగా, ఆర్థికంగా మెరుగైన జీవన విధానం పొందుతున్నారు ఎస్సిలమధ్య, బీసీ కురుబల మధ్య ఘర్షణ జరిగే ప్రమాదం ఉన్నది కావున మరొక్క సారి ప్రత్యేకంగా వారి సామజిక ఆర్థిక పరిస్థితిని విచారణ చేసి చర్యలు తీసుకోని వారికి ఎస్సి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వవొద్దని దీనిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పూర్తిగా కండిస్తుందనీ జిల్లా కలెక్టర్ సంతోష్ గారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాచర్ల ప్రకాష్ సంఘం నాయకులతో వినతిపత్రం అందజేశారు

ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రవిచందర్, ప్రసంగినాగరాజు, మార్కెండేయ, కేర్ బాబు , విజయ్, లాజర్, సురేష్,మాదన్న, మంద బిసన్న,సొంగన్న, రవి తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ యూనివర్సిటీలో ఓఎస్డి పోస్ట్ ను తక్షణమే రద్దు చేయాలి

## స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్




**సత్యమేవ జయతే – హన్మకొండ** హన్మకొండ : స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల చరిత్ర గల కాకతీయ యూనివర్సిటీలో ఎంతోమంది వీసి, రిజిస్ట్రర్లు గా పని చేసినప్పటికీ వారి యొక్క పదవీకాలం ముగియగానే వారు వారి యొక్క ప్రొఫెసర్ ఉద్యోగానికే పరిమితం కావడం జరిగింది. కానీ గత సంవత్సరం పాటు పనిచేసిన రిజిస్టర్ మల్లారెడ్డి గారి పదవి ముగింపు కాగానే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి ఓఎస్డి (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) అనే పోస్టు భర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాలకు మతాలకు అతీతంగా వ్యవహరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వం ప్రోత్సహించొద్దని కోరుతున్నాం అదేవిధంగా గత సంవత్సరం పాటు విద్యార్థులకు తీవ్రమైన అన్యాయానికి గురిచేసిన వ్యక్తి మల్లారెడ్డి గారని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాం అదేవిధంగా ఈ యొక్క కాకతీయ యూనివర్సిటీలో మధ్యతరగతి కుటుంబల విద్యార్థులు చదువుకుంటారని తెలిసినా కూడా ఫీజుల పెంచిన చరిత్ర తాజా మాజీ రిజిస్టర్ మల్లారెడ్డికి దక్కింది కాబట్టి ఇప్పుడు ఈ ఓ ఎస్ డి అనే పోస్ట్ పేరిట విద్యార్థుల పొట్టగొట్టే అవకాశం ఉంది అనేక పేపర్లో భూ కబ్జాల పేరుట లక్షల లక్షలకు దోపిడీ చేసి తాజా మాజీ రిజిస్టర్ మల్లారెడ్డి అని వార్తలు వస్తున్న సమయంలో ఓఎస్డిగా బాధ్యతలు చేపట్టబోతున్న మల్లారెడ్డి గారిని వెంటనే ఆయనకిచ్చిన ఆర్డర్ ను వెనక్కి తీసుకోవాలి లేనియెడల తీవ్రమైన ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం హెచ్చరిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు మల్లేష్, సురేష్, కృష్ణ ,మహేష్ ,సాయి, సుదర్శన్, వేణు, హర్షవర్ధన్, రాజేష్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?

మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది. ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...



శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

కలలో శివయ్య శరీరం కనిపిస్తే..

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదు మీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...

హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...
హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు.

2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడైె శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.



: వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..

ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

మంగళ, శనివారాల్లో..

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది.

హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.


హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి.

హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..

హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.



దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడదు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపిడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.









వికారాబాద్ మున్సిపల్ లోని అనంతగిరిపల్లి లొ వార్డు మాజీకౌన్సిలర్ శ్రీమతి.అంగోత్ దేవిరెడ్యానాయాక్ గారి ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ముఖద్వారం ప్రారంభోత్సవంలొ పాల్గొని పూజ కార్యక్రమలు నిర్వహించిన అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ %జ%. సత్యనారాయణ గారు మరియు ఈ కార్యక్రమంలొ మాజీ కౌన్సిలర్ లు మురళి, అసిఫ్, చందర్ నాయక్, మోములు. రాజకుమార్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయికుమార్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వసంత పంచమి సందర్భంగా రాఘవాపూర్ లో అష్టాదశ శక్తి పీటాల విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవములో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సత్యమేవజయతే నారాయణఖేడ్**న్యాల్కల్ మండలం రాఘవాపూర్ లో ప్రసిద్ధి చెందిన పంచవటి పుణ్యక్షేత్రంలో వసంత పంచమి సందర్భంగా రాఘవాపూర్ లో అష్టాదశ శక్తి పీటాల విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవములో పాల్గొని సరస్వతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం శ్రీ కాశీనాథ్ బాబా ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది


# సిటీలో టేస్టీ హలీం దొరికే 12 బెస్ట్ స్పాట్స్ ఇవే



**హైదరాబాద్:** హలీమ్ అంటే ఇప్పుడో బ్రాండ్! జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్‌ను సొంతం చేసుకున్న హైదరాబాదీ డిష్! ఇరాన్ నుంచి వచ్చినా..మన దగ్గరే మషూర్ అయిపోయింది! అంతేకాదు, హలీమ్ అంటే.. గంగా జమునా తహ్‌జీబ్..! అబ్ బన్‌గయా..హైదరాబాద్ కీ చార్ సౌ సాల్ పురానీ నిషానీ..!రంజాన్ వచ్చేసింది, హైదరాబాద్ వీధులన్నీ హలీం భట్టీలతో సందడి చేస్తున్నాయి!. ద లెజెండరీ క్విజిన్ ఆఫ్ పర్షియా పేరుతో పరిచయమైన హరీస్.. ఇక్కడి అభిరుచికి అనుగుణంగా హలీంగా మారింది. తర్వాత మన ఇంటి వంటగా నిలిచింది. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న హలీం అంటే అందరికీ నోరూరుతుంది. ముఖ్యంగా రంజాన్ మాసంలో దీని సందడే వేరు.రంజాన్ నెల ప్రారంభమైందంటే నమాజులు, ఉపవాసాలతో పాటు ఘుమఘుమలాడించే హలీం కూడా గుర్తొస్తుంది. అయితే ఈ ఏడాది హలీం రేటు కొండెక్కి కూర్చుంది. పెరిగిన నిత్యావసరాలు, మాంసం రేట్ల ప్రభావం హలీంపై కూడా పడింది. దీంతో రేట్లు పెరిగాయి. దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన పిస్తా హౌస్ కూడా తనదైన రుచులతో హలీం సిద్ధం చేసింది. సంప్రదాయ హలీమ్ ప్రధానంగా రెండు రకాలు.. ఒకదాంట్లో మాంసంతో పాటు గోధుమ, బార్లీ, మసాలా దినుసులు వాడితే.. రెండో రకంలో వేర్వేరు పప్పు ధాన్యాలు వాడతారు. ఒక కప్పు హలీంలో 365 గ్రాముల క్యాలరీలుంటాయి. కొవ్వు 17 గ్రాములంటే కొలెస్ట్రాలు 51 మిల్లీగ్రాములు%ూ% సోడియం 580 మిల్లీగ్రాములైతే %ూ% పొటాసియం 410 మిల్లీగ్రాములు.. కార్బోహైడ్రేట్లు 30 గ్రాములైతే డైటేరీ ఫైబర్ 9 గ్రాములు.. షుగర్ 3 గ్రాములైతే.. ప్రోటీనులు 28 గ్రాములు లభిస్తాయి. ఇంతటి పౌష్టికరమైన హలీంను తినేందుకు అందరూ ఇష్టపడుతుంటారు. ఈ మాసంలో హలీం పేరుతో జరిగే బిజినెస్ కూడా కోట్లలో ఉంటుంది. ఏ సెంటర్ తీసుకున్నా..జనంతో కిక్కిరిసిపోతూ కనిపిస్తుంది. క్వాలిటీని బట్టి ఒక ప్లేట్ సుమారు 200 రూపాయల నుంచి 900 రూపాయల వరకు ఉంటుంది. ఈ ఒక్క నెలలోనే దాదాపు రెండువేల కోట్ల వరకు బిజినెస్ జరిగినా ఆశ్చర్యపోనవసరం లేదు.ముస్లింలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఇష్టంగా హలీం తింటారు.హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా హలీం బట్టీలు కనిపిస్తున్నాయి. ఒక్క పాతబస్తీలోనే వందల కొద్ది హలీం షాపులు ఏర్పాటు చేశారు. ఆర్డర్ ఇస్తే ఆన్‌లైన్‌లో ఏకంగా ఇంటికే హలీంను పంపిస్తున్నారు. నగరంలో 5 వేలకు పైగా హలీం విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెబుతున్నారు. హైదరాబాద్‌లో తయారైన హలీం%ూ% సింగపూర్, మలేషియా, సౌదీ అరేబియాలతో పాటు అనేక దేశాలకు ఎగుమతి అవుతోంది. రంజాన్ మాసంలో కోట్లాది రూపాయల హలీం వ్యాపారం జరుగుతుంది. అటు రంజాన్ మాసపు శోభ%ూ%ఇటు హలీం బట్టీల సందడితో నగరంలో పండగ వాతావరణం కనిపిస్తోంది. మీలో చాలా మంది ఇప్పటికే నగరంలోని వివిధ ప్రదేశాలలో రుచికరమైన హలీమ్‌ను ఎంజాయ్ చేసే ఉంటారు. హైదరాబాద్‌లో టేస్టీ హలీం అందించే.. టాప్ 12 రెస్టారెంట్స్ ఇవే

1. పిస్తా హౌస్
2. గ్రాండ్ హోటల్, అబిడ్స్
3. సుభాన్ బేకరీ
4, హోటల్ షాదాబ్
5. షా ఘౌస్
6. ప్యారడైస్
7. సర్వి
8. కేఫ్ 555
9. పెషావర్
10. మందార్
11. నయాబ్ హోటల్
12. కేఫ్ బహార్

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి టోకరా.. రూ. 2వేలు కట్టాడు, రూ. 31 లక్షలు పోగొట్టుకున్నాడు..



**హైదరాబాద్:** వివరాల్లోకి వెళితే.. హైదరరాబాద్ శివారుల్లోని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి నవ్యనగర్ కాలనీలో ఉంటున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి ఇటీవల ఓ మెసెజ్ వచ్చింది. పార్ట్ జాబ్ పేరుతో ఆ మెసేజ్ వచ్చింది. చిన్న చిన్న టాస్క్‌లు చేస్తే చాలు అకౌంట్‌లో డబ్బులు వచ్చి పడాతయని అవతలి వైపు నుంచి మెసేజ్ చేశారు. దీంతో అత్యాశకు పోయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి లింక్‌ను క్లిక్ చేశాడు... సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి టోకరా.. రూ. 2వేలు కట్టాడు, రూ. 31 లక్షలు పోగొట్టుకున్నాడు.. వారుతోన్న టెక్నాలజీతో పాటు నేరాల శైలి కూడా మారిపోతోంది. ప్రజల అత్యాశ, అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని లక్షలు దోచేస్తున్నారు కేటుగాళ్లు. సైబర్ నేరాల బారిన పడుతోన్న వారు ఏదో గ్రామీణ ప్రాంతాలకు చెందినవారో, నిరక్షరాస్యులో అంటే పొరబడినట్లే. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా ఇలాంటి మోసాల బారినపడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఏకంగా రూ. 31 లక్షలు పోగొట్టుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. హైదరరాబాద్ శివారుల్లోని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి నవ్యనగర్ కాలనీలో ఉంటున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి ఇటీవల ఓ మెసెజ్ వచ్చింది. పార్ట్ జాబ్ పేరుతో ఆ మెసేజ్ వచ్చింది. చిన్న చిన్న టాస్క్‌లు చేస్తే చాలు అకౌంట్‌లో డబ్బులు వచ్చి పడాతయని అవతలి వైపు నుంచి మెసేజ్ చేశారు. దీంతో అత్యాశకు పోయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి లింక్‌ను క్లిక్ చేశాడు. అవతలి వ్యక్తి ఇచ్చిన టాస్క్‌ను పూర్తి చేశాడు.అయితే అంతకు ముందు టాస్ పూర్తి చేయాలంటే రూ. 2 వేలు చెల్లించాలి అంటే చెల్లించాడు. వెంటనే కమిషన్ రూపంలో కొంత డబ్బు చెల్లించారు. ఇంకా టాస్క్‌లు పెరగాలంటే మరికొంత డబ్బు చెల్లించాలని ఆదేశించారు. దీంతో అలాగే ఏకంగా రూ. 31 లక్షల వరకు చెల్లిస్తూ పోయాడు. తీరా డబ్బులు విత్‌డ్రా చేసుకుందామని ప్రయత్నిస్తే అవతలి వ్యక్తి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో మోసపోయినట్లు గుర్తించి గురువాం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

**అలాంటి వారితో జాగ్రత్త..**


ఇటీవల పార్ట్ టైమ్ జాబ్ పేరుతో మోసాలు పెరిగిపోతున్నాయి. తొలుత వాట్సాప్‌కు మెసేజ్ చేసి టాస్క్ చేయాలంటూ సూచిస్తున్నారు. పొరపాటు వారి ఉచ్చులో పడితే ఇక అంతే సంగతులు. డబ్బులు వసూలు చేసే వరకు వదిలిపెట్టరు. ఇలాంటి మోసపూరిత మెసేజ్‌లతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# మనదేశంలోనే కాదు మారిషస్‌లో కూడా గంగానది.. హిందువులు ఈ నదిని ఎలా పూజిస్తారంటే..



మారిషస్: గంగా తలావ్ అంటే గంగా సరస్సు అని అర్థం. ఇది హిందూ మహాసముద్రం నుండి 1800 అడుగుల ఎత్తులో, లేకు తూర్పున కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక పవిత్ర సరస్సు. ఇది మారిషస్‌లోని అత్యంత పవిత్రమైన హిందూ ప్రదేశంగా పరిగణించబడుతుంది. భారతదేశం వెలుపల ఉన్న అతి ముఖ్యమైన హిందూ పుణ్యక్షేత్రాలలో ఒకటి. సరస్సు ఒడ్డున శివ మందిరం ఉంది. హిందూ మతం యొక్క ప్రధాన దేవతలలో ఒకరైన శివునికి అంకితం చేయబడింది.హిందూ మతంలో గంగా నదికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ నది హిందూ సనాతన ధర్మంలో నదులలో అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. ఈ నది హిమాలయాల్లో జన్మించి వారణాసి, ప్రయాగ, హరిద్వార్ మీదుగా ప్రవహిస్తూ బంగాళాఖాతంలో కలుస్తుంది. భారతదేశంలో గంగకు తల్లి హోదా ఇవ్వబడింది. అంతేకాదు గంగమ్మ తల్లి, పావన గంగ, గంగా భవాని ఈ నదిని హిందువులు స్మరిస్తారు. నీరు అన్న పదానికి సంస్కృతంలో గంగ అన్న పదాన్ని ఉపయోగిస్తారు. గంగా నది పొడవు దాదాపు 2525 కిలోమీటర్లు.గంగా తలావ్ అంటే గంగా సరస్సు అని అర్థం. ఇది హిందూ మహాసముద్రం నుండి 1800 అడుగుల ఎత్తులో, లేకు తూర్పున కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక పవిత్ర సరస్సు. ఇది మారిషస్‌లోని అత్యంత పవిత్రమైన హిందూ ప్రదేశంగా పరిగణించబడుతుంది. భారతదేశం వెలుపల ఉన్న అతి ముఖ్యమైన హిందూ పుణ్యక్షేత్రాలలో ఒకటి. సరస్సు ఒడ్డున శివ మందిరం ఉంది. హిందూ మతం యొక్క ప్రధాన దేవతలలో ఒకరైన శివునికి అంకితం చేయబడింది. హనుమంతుడు , గంగా దేవత, గణేష్ వంటి ఇతర దేవతలకు అంకితం చేయబడిన ఆలయాలు గ్రాండ్ బాసిన్ వెంట ఉన్నాయి.పురాణాల ప్రకారం ఆదిదంపతులు శివుడు, పార్వతి భూమి చుట్టూ తిరుగుతూ భూలోక వాసులను రక్షించేందుకు పరమశివుడు గంగా మాతను తన తాళాలలో సమతుల్యం చేస్తున్నాడు. అప్పుడు శివుడు ఒక అందమైన ద్వీపాన్ని చూసి అక్కడ దిగాడు . అక్కడ అనుకోకుండా కొన్ని పవిత్ర గంగా చుక్కలు గొయ్యిలో పడటం వలన ఒక చిన్న సరస్సు ఏర్పడింది. ఈ పవిత్ర సరస్సును నేడు గంగా తలాబ్ అని పిలుస్తారు.మారిషస్ ద్వీపంలో ప్రతి సంవత్సరం శివరాత్రి సమయంలో ఒక గొప్ప తీర్థయాత్ర నిర్వహించబడుతుంది, ఇక్కడ వేలాది మంది హిందువులు, ఆధ్యాత్మికత ప్రయాణం చేస్తారు. గంగా చెరువు ఉన్న అగ్నిపర్వత బిలం వద్దకు కాళ్లకు చెప్పులు లేకుండా కష్ట తరమైన ప్రయాణం చేస్తారు. పోర్ట్ లూయిస్ నుంచి లే సెయింట్ గెరాన్ వరకు ఉన్న రహదారిలో అనేక తమిళ, హిందూ దేవాలయాలు కనిపిస్తాయి. మహా శివరాత్రి సమయంలో, భక్తులకు పవిత్రమైన సమయంగా పరిగణించబడుతుంది. చాలా మంది యాత్రికులు తమ ఇళ్ల నుంచి ఆలయానికి పాదరక్షలు లేకుండా నడిచి హిందువులు చాలా మంది కన్వర్లను సరస్సుకు తీర్థయాత్రకు వెళతారు.

# ప్రపంచంలోనే అత్యంత ప్రమాదమైన అడవులు.. వెళ్తే సూసైడ్ చేసుకోవాలనిపిస్తుందట ఎందుకంటే..



జపాన్: శాన్ ఫ్రాన్సిస్కో గోల్డెన్ గేట్ బ్రిడ్జ్ తర్వాత ప్రపంచంలోనే అత్యధిక ఆత్మహత్య ఘటనలు అకిగహారా అడవుల్లో జరిగాయి. అందుకే ఈ అడవిని 'సూసైడ్ ఫారెస్ట్' అని పిలుస్తారు. అయితే ఇలా ఆత్మహత్యలు చేసుకోవడం అనేది ఇప్పుడు జరుగుతున్నది కాదు.. జపాన్ చరిత్ర పుటలను తిరగేస్తే సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం ఇది అడవి కాదట.. ఆ సమయంలో ఇక్కడ లావా ప్రవహించేది. వాస్తవానికి 864 సంవత్సరంలో జపాన్‌లోని ఫుజి పర్వతం వద్ద 6 నెలల పాటు భారీ పేలుడు సంభవించింది


%అన్ని జన్మల్లోకెల్లా మానవ జన్మ ఉత్తమయింది. తల్లిదండ్రులు ఇచ్చిన అపురూపమైన బహుమతి మానవ జన్మ. పుట్టిన మనిషికి మరణం తప్పదు. అయితే ప్రకృతి ప్రసాదించిన మరణం సహజంగా మన వరకూ వచ్చే వరకూ ఎన్ని కష్టాలు, నష్టాలు దుఃఖాలు వచ్చినా వాటిని తట్టుకుని విలువైన జీవితాన్ని గడపలింది.. ఎందుకంటే తల్లిదండ్రులు, పిల్లలు కుటుంబం గురించి ఆలోచించాలి .. అదే సమయంలో ఏదైనా సమస్యలు మీ మీకే వస్తాయి అనుకోవద్దు.. అదే సమయంలో సమస్యలను మీ స్నేహితులతో సన్నిహితులతో పంచుకుంటే అవి తేలికగా కనిపిస్తాయి. ఇలాంటి అర్థం వచ్చే ఒక బోర్డు అడవి బయట కనిపిస్తుంది. అవునుజపాన్ రాజధాని టోక్యో సమీపంలో ఉన్న అడవి వెలుపల ఇలాంటి సైన్ బోర్డు ఏర్పాటు చేయబడింది. టో క్యో నుంచి కేవలం 2 గంటల ప్రయాణించి ఈ అడవికి చేరుకోవచ్చు. సాధారణంగా అడవిలో ప్రమాదకరమైన జంతువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేస్తారు. అయితే జపాన్‌లోని అకిగహారా అనే అడవిలో మాత్రం ఆత్మహత్యలు చేసుకోవద్దంటూ ఒక బోర్డుని ఏర్పాటు చేశారు. ప్రపంచం లోని అత్యంత ప్రసిద్ధ సూసైడ్ పాయింట్లలో ఒకటైన ఆ రహస్యమైన ప్రదేశం గురించి తెలుసుకుందాం.కిగహారా అడవి దాదాపు 35 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇది చాలా దట్టంగా ఉంటుంది. దీనిని 'చెట్ల సముద్రం' అని కూడా పిలుస్తారు. చాలా మంది ప్రజలు ప్రకృతి మధ్య వాకింగ్ చేయడానికి, స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించడానికి ఇక్కడకు వస్తారు. అయితే అందరు పర్యాటకులు ఇలాంటి మంచి ఉద్దేశాలను కలిగి ఉండరు. 2013-2015 మధ్య ఇక్కడ 100కు పైగా ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఇక్కడ ఆత్మహత్యలు చేసుకోకుండా నిరోధించే ప్రయత్నంలో భాగంగా జపాన్ ప్రభుత్వం అకిగహారాలో జరుగుతున్న ఆత్మహత్యలపై గణాంకాలను నివేదికను నిలిపివేసింది.ఆత్మహత్యల అడవి

శాన్ ఫ్రాన్సిస్కో గోల్డెన్ గేట్ బ్రిడ్జ్ తర్వాత ప్రపంచంలోనే అత్యధిక ఆత్మహత్య ఘటనలు అకిగహారా అడవుల్లో జరిగాయి. అందుకే ఈ అడవిని 'సూసైడ్ ఫారెస్ట్' అని పిలుస్తారు. అయితే ఇలా ఆత్మహత్యలు చేసుకోవడం అనేది ఇప్పుడు జరుగుతున్నది కాదు.. జపాన్ చరిత్ర పుటలను తిరగేస్తే సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం ఇది అడవి కాదట.. ఆ సమయంలో ఇక్కడ లావా ప్రవహించేది. వాస్తవానికి 864 సంవత్సరంలో జపాన్‌లోని ఫుజి పర్వతం వద్ద 6 నెలల పాటు భారీ పేలుడు సంభవించింది. ఆ సమయంలో సమీపంలోని అనేక గ్రామాలు సమాధి అయ్యాయి. గత కొన్ని వందల సంవత్సరాలలో ఘనీభవించిన లావా స్థానంలో దట్టమైన దట్టమైన అడవి ఏర్పడింది. ఈ అడవిని నేడు అకిగహారా అని పిలుస్తారు.

ఈ అడవుల్లోనే ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?

1960లో ప్రసిద్ధి చెందిన 'టవర్ ఆఫ్ వేవ్స్' అనే చిన్న కథలో కూడా అకిగహారా ప్రస్తావన ఉంది. సమాజం కలవకుండా అడ్డుకున్న ప్రేమికుల జంటపై కథ దృష్టి పెడుతుంది. చివరికి ప్రధాన స్త్రీ పాత్ర అడవికి వెళ్లి తన ప్రాణాలను తీసుకుంటుంది. ప్రేమికులు జీవితాన్ని త్యాగం చేయడం గురించి జానపద కథలు ఇప్పటికే జపాన్‌లో బాగా ప్రాచుర్యం పొందాయి. ఇలాంటి కథలు ఆ ఆలోచనను మరింత బలపరిచాయి. అయితే అకిగహారా అడవుల్లో ఆత్మహత్య చేసుకోవడానికి ఇదొక్కటే కారణం కాదు. 'నేను జీవించాలనే కోరికను కోల్పోయాను' 2009లో అకిగహారాలో తన జీవితాన్ని ముగించుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని %జబీబీ% ఇంటర్వ్యూ చేసింది. ఆ వ్యక్తి జీవించాలనే కోరికను కోల్పోయాడు. అతడిని ఉద్యోగం నుంచి తొలగించడంతో అడవిలో ఆత్మహత్య చేసుకుని భూమ్మీద కనిపించకుండా పోవాలనుకున్నాడు. అయితే తన ఆత్మహత్య ప్రయత్నంలో విజయం సాధించలేదు. అడవికి చేరుకున్న తర్వాత వ్యక్తి తన మణికట్టును కోసుకున్నాడు.. అయితే అతను చేసుకున్న గాయాలు ప్రాణాంతకం కాలేదు. అతను మూర్ఛపోయాడు. దాదాపు మరణం అంచు వరకూ వెళ్ళాడు.. అయితే అప్పుడు ఒక ప్రయాణీకుడు అతన్ని చూసి.. వెంటనే స్పందించి అతనిని రక్షించాడు. మర్మమైన అడవిలో అద్భుత శక్తులు ఉన్నాయని కూడా పేర్కొన్నాడు. అడవిలో దెయ్యాలు నివసిస్తాయని ప్రజలు నమ్ముతారు. ఇవి అడవిలో అడుగు పెట్టె వారిని ఆత్మహత్య చేసుకోవాలంటూ బలవంతం చేస్తాయని నమ్మకం. అకిగహారాలోని దట్టమైన అడవిలో ఎవరైనా ఒక్కసారి తప్పిపోతే బయటకు రావడం చాలా కష్టమని వాదన కూడా వినిపిస్తుంది. కంపాస్ లేదా మొబైల్ వంటి పరికరాలు కూడా ఇక్కడ పని చేయవు. చాలా మంది ప్రజలు తాము తిరిగి బయటకు వచ్చే దారిని తెలుసుకోక ముందే అడవి జంతువులకు బలైపోతారు.

# అక్కడి మద్యం ప్రియులకు బ్యాడ్‌న్యూస్.. 4 రోజుల పాటు మద్యం షాపులు, బార్లు



అక్కడ మద్యం ప్రియులకు ఇది బ్యాడ్ న్యూస్. ఎందుకంటే ఏకంగా నాలుగు రోజుల పాటు మద్యం షాపులు మూసివేయనున్నారు. అందుకు కారణం కూడా ఉంది. ఈ రోజు సాయంత్రం నుంచి మద్యం షాపులు మూసివేస్తున్నట్లు ఇక్కడ ఎక్సైజ్ కమిషనర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఢిల్లీలో 4 రోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ ఎక్సైజ్ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. మీరు ఢిల్లీలో నివసిస్తుంటే మీరు 4 రోజుల పాటు మద్యం అందుబాటులో ఉండదని గుర్తించుకోవాలి. ఢిల్లీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ తీసుకున్న ఈ నిర్ణయం కేవలం మద్యం షాపులకు మాత్రమే కాకుండా డ్రై డే సమయంలో మద్యం అందించని బార్‌లు, హోటళ్లకు కూడా వర్తిస్తుంది. ఢిల్లీలో ఏయే రోజులు డ్రై డేలుగా ఉంటాయో తెలుసుకుందాం.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 3 సాయంత్రం నుండి ఢిల్లీలో మద్యం దుకాణాలు మూసివేయబడతాయి. ఈ సమయాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లలో మద్యం ఉండదు. ఇది కాకుండా ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు సందర్భంగా ఢిల్లీలో డ్రై డే ఉంటుంది.

ఎక్సైజ్ కమిషనర్ నోటిఫికేషన్ విడుదల:

రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి మద్యం షాపులను మూసివేస్తామని, ఫిబ్రవరి 3, 4, 5వ తేదీల్లో వరుసగా మూడు రోజుల పాటు ఈ షాపు మూసి ఉంటుందని ఢిల్లీ ఎక్సైజ్ కమిషనర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ పూర్తయిన తర్వాత సాయంత్రం 5 గంటల తర్వాత మద్యం దుకాణాలు తెరవవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొంది.

హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్‌లలో కూడా ఆంక్షలు

ఢిల్లీలో డ్రై డే సమయంలో మద్యం షాపులతో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులు, మద్యం విక్రయించే లేదా అందించే సంస్థలకు ఎలాంటి అనుమతి ఉండదు. క్లబ్బులు, స్టార్ హోటళ్లు, రెస్టారెంట్లు, ఏ హోటల్‌లోనూ మద్యం అందించరాదని నోటిఫికేషన్‌లో పేర్కొంది. స్థాపనకు మద్యం ఉంచడానికి, సరఫరా చేయడానికి లైసెన్స్ ఉన్నప్పటికీ ఈ సమయంలో ఎవరైనా మద్యం సేవిస్తూ పట్టుబడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే 5వ తేదీన ఢిల్లీలోని పాఠశాలలకు సెలవు ప్రకటించింది అక్కడ ప్రభుత్వం.

# అమెరికాకు దడ పుట్టించిన డీప్ సీక్ !

తెలివి ఒకడబ్బ సొమ్ము కాదు, పశ్చిమ దేశాల, తెల్ల తోళ్ల గుత్త అసలే కాదు. రక్షణాత్మక చర్యలతో తన ప్రత్యర్థులను అణచివేయాలని ఎవరైనా ఎంతగా ప్రయత్నిస్తే అంతగా ప్రతిఘటనే కాదు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా సవాలు విసురుతాయని గతంలో అణుబాంబులు, ఖండాంతర క్షిపణుల వరకు నిరూపించాయి. తాజాగా చైనా డీప్ సీక్ కృత్రిమ మేథ యాప్ పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రత్యేకించి అమెరికా వెన్నులో దడ పుట్టిస్తోంది. అమెరికా, దాని అనుంగు దేశాల్లో ప్రభుత్వ శాఖలు, భారీ సంఖ్యలో కంపెనీలు ఆ యాప్‌ను తమ ఫోన్లు, కంప్యూటర్లలో పెట్టుకోవద్దని, దాని సేవలను వినియోగించవద్దని ఆంక్షలు విధిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. చైనా సాంకేతికంగా ముందుకు పోకుండా అడ్డుకొనే క్రమంలో జో బైడెన్ 2022లో తెచ్చిన చిప్స్ చట్టం ప్రకారం డ్రాగన్ దేశానికి ఎలాంటి పరిజ్ఞానం, చిప్స్‌ను అందనివ్వకూడదు. ఒక వేళ ఇతర దేశాలు ముందుకు పోతే వాటి మీద కూడా ఆంక్షలు విధిస్తామని బెదిరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడవి దానికే ఎదురు తన్నుతున్నాయి. రక్షణాత్మక చర్యలకు ఎవరు పాల్పడినా అదే జరుగుతుంది. తగిన ప్రోత్సాహం, అవకాశాలను కల్పించాలేగానీ ఎవరైనా అద్భుతాలు సృష్టించగలరని ప్రత్యేకించి చైనా ఇప్పటికే నిరూపించింది. ఈ రంగంలో చైనా కంపెనీ విడుదల చేసిన డీప్ సీక్-ఆర్ఐ యాప్ పెను సంచలనం సృష్టించటమే కాదు, అమెరికా కంపెనీల వాటాల ధరలు పతనమై దాని చరిత్రలో లేని విధంగా దాదాపు లక్ష కోట్ల డాలర్లు (96,900) నష్టపోయేందుకు దోహదం చేసింది. పది సంవత్సరాల క్రితం అమెరికా ఓపెన్ ఎ.ఐ కంపెనీ (చాట్ జిపిటి సృష్టికర్త) నాలుగున్నర వేల మంది సిబ్బంది, 660 కోట్ల డాలర్ల పెట్టుబడితో ప్రారంభమైంది. అదే చైనా డీప్ సీక్ 200 మంది సిబ్బందితో ప్రారంభమై రెండు సంవత్సరాలు కూడా నిండలేదు. కోటి డాలర్లలోపు ఖర్చుతోనే యాప్‌ను అభివృద్ధి చేసినట్లు ది కొబెఇసీ న్యూస్‌లెటర్ స్థాపకుడు ఆడమ్ కొబెఇసీ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఈ రెండు కంపెనీలు ఇప్పుడు ఎలా పోటీబడుతున్నాయో చూడండని పేర్కొన్నాడు. ఒక్క ఎన్విడియా కంపెనీ వాటాల ధరలే 60 వేల కోట్ల మేర నష్టపోయాయి. ఆ కంపెనీ సిఇఓ 2,100, ఒరాకిల్ అధిపతి సంపద 2,760 కోట్ల డాలర్లు నష్టపోయారు. అమెరికా స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇంత నష్టం ఇదే ప్రథమం. దాని మీద ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో సైబర్ దాడులు జరుగుతున్నాయి. అమెరికా కంపెనీలు ఒక యాప్‌ను తయారు చేసేందుకు పది కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే చైనా కంపెనీ కేవలం 60 లక్షల డాలర్లతో వాటికి దీటైనదాన్ని రూపొందించింది. ఆధునిక చిప్‌లను, వాటిని తయారు చేసే యంత్రాలను చైనా కంపెనీలకు విక్రయించరాదని అమెరికా ఆంక్షలు విధించిన తరువాత డీప్ సీక్ తన సత్తా చాటింది. చిత్రం ఏమిటంటే అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ తన దగ్గర పాత తరం హెచ్ 800 రకం చిప్స్‌ను రెండు వేలు కొనుగోలు చేసి వాటిని వినియోగించామని డీప్ సీక్ ఇంజనీర్లు వెల్లడించారు. అందువలన చైనాకు ఆధునిక పరిజ్ఞానం అందకుండా మడిగట్టుకొని మంత్రాలు వేసిన వారు ఇప్పుడేం చేస్తారన్నది ప్రపంచానికి ఆసక్తి కలిగించే అంశం. చివరికి రద్దును అమ్మాలన్నా చైనా గనుక కొనుగోలుకు ముందుకు వస్తే ధనిక దేశాల కంపెనీలు భయపడే స్థితి వచ్చింది. ఇంత తక్కువ ఖర్చుతో చైనా యాప్‌లు తయారు చేస్తున్నపుడు వందల కోట్ల డాలర్లు ఖర్చు చేయటం అవసరమా అని అమెరికన్లలో సందేహాలు తలెత్తాయి. తాజా యాప్‌ను విడుదల చేయక ముందే అంటే జనవరి ప్రారంభం నుంచి డీప్ సీక్ కంపెనీ మీద సైబర్ దాడులు ప్రారంభమయ్యాయని చైనా భద్రతా సంస్థ ఎక్స్ లాబ్ వెల్లడించింది. అమెరికా, సింగపూర్, నెదర్లాండ్స్, జర్మనీ చివరికి చైనాలో చిరునామాలు కలిగిన సంస్థలు వేల సంఖ్యలో దాడులు జరుపుతున్నాయని, రానున్న రోజుల్లో ఇంకా పెరగవచ్చని కూడా హెచ్చరించింది. ఈ దాడులు జరుగుతుండగానే జనవరి 28వ తేదీన డీప్ సీక్-ఆర్ఐ మోడల్ యాప్‌ను మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇది అమెరికన్ ఏఐకి హెచ్చరిక అని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వర్ణించినట్లు సమాచారశాఖ మంత్రి కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. చైనా యాప్ విడుదలకు వారం రోజుల ముందు డోనాల్డ్ ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో సాంకేతిక రంగంలో తనకు అనుకూలమైన కొందరిని సమావేశపరచి కృత్రిమ మేథ, సంబంధిత రంగాలకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 500 బిలియన్ డాలర్ల మేర ప్రాథమిక సదుపాయాలను కల్పించనున్నట్లు, అది సాంకేతిక రంగ భవిష్యత్‌కు తోడ్పడుతుందని ప్రకటించాడు.

# ఆయుష్మాన్ భారత్ అంటే?




అని కబీర్‌దాస్ దోహేను తిరగరాసుకుని రాముని పేరు చెప్పి..ప్రాణ ప్రతిష్ఠ పేరు చెప్పి..భక్తి పారవశ్యంలో తెలిపోతున్నట్టు నటిస్తూ..ఫొటో షూట్ చేసుకుంటూ..ప్రజల సొమ్మును తప్పుడు మార్గంలో దోచుకోవడం బిజెపి నాయకులకు అలవాటు. జడ్జిని చంపించిన క్రిమినల్, దేశ హోంమంత్రిగా-గుజరాత్, మణిపూర్ మారణకాండలు జరిపించిన వ్యక్తి ప్రధానిగా చలామణి అవుతున్నప్పుడు పరిస్థితులు నీతిమంతంగా సక్రమంగా ఉంటాయని ఎలా అనుకుంటాం? అమ్ముడుపోయిన ప్రధాన మీడియా నోరు మెదపకున్నా, నిజాయితీ నిబద్ధతగల మీడియా బిజెపి అక్రమాల్ని వెలుగులోకి తెస్తూనే ఉంది. వివేచనగల దేశ పౌరులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. దేశాన్ని ఫాసిజం వైపు నియంతృత్వం వైపు తీసుకుపోయే ప్రభుత్వం కావాలా? ప్రజాస్వామ్య బద్ధంగా అందరి హక్కుల్ని, స్వేచ్ఛని పరిరక్షించే ప్రభుత్వం కావాలా? ఆలోచించుకోవాలి! అలాంటి ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు సమైక్యంగా కృషి చేయాలి!!

కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా అవినీతి జరిగిందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో-బయటా చాలా సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇస్తుంటారు. 2జి, 3జి, 4జి వంటి అనేక స్కాంలు జరిగాయనీ, అప్పటి ప్రభుత్వం భ్రష్టుపట్టి పోయిందనీ ఒంటికాలి మీద లేస్తుంటారు. అవినీతి ఎక్కడ ఎప్పుడు జరిగినా బయటపెట్టడం మంచి పనే-అభినందించదగిందే!!. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఇచ్చిన రిపోర్టు చూపించి ఆ ఆరోపణలు చేశారు. ఆ రోజుల్లో సిఎజి చీఫ్‌గా వినోద్ రారు ఉన్నాడు. ఇక్కడ నవ్వుకోవాల్సిన పరిస్థితి ఏమిటంటే అంతగా అప్పుడు ఎగిరిపడ్డ బిజెపి ఆ అవినీతి నిరూపించి బాధ్యుల్ని జైలుకు పంపాలి కదా? మరి ఎందుకు పంపలేదూ? అది ఈనాటి ఈ బిజెపి ప్రభుత్వపు అసమర్థత కాదా? సరే. అప్పటి విషయం అలా ఉంచి. ఇప్పటి ఈ బిజెపి ప్రభుత్వం గురించి అదే కాగ్ ఇచ్చిన రిపోర్టు చూద్దాం! ప్రధాన మీడియా మోడీకి దాసోహమంటోంది గనక, ఇలాంటి విషయాలు అది బయటపెట్టదు. బాధ్యతగల స్వతంత్ర జర్నలిస్టులు సత్యాన్వేషణకు పూనుకున్న కొన్ని పత్రికలు అధికార బిజెపి అవినీతిని బయటపెడుతూనే ఉన్నాయి. స్వేచ్ఛాలోచనను బలపరిచే మనమూ-ఎవరు ఎక్కడ అవినీతికి పాలుపడ్డా, ఎవరెక్కడ నిజాయితీకి నిప్పు పెట్టినా స్పందిస్తూనే ఉండాలి కదా? ఎన్నికల బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బిజెపికి, మోడీ ప్రభుత్వానికి ఊపిరి ఆడకుండా చేసింది. ఇక, తాజా కాగ్ నివేదిక ప్రకారం 'ఆయుష్మాన్ భారత్' పేరుతో బిజెపి ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో బయటపడింది. ఈ పథకాన్ని ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పిఎంజెఎవై) అంటారు. దీనితో భారతీయ పౌరులకు, ముఖ్యంగా పేదలకు ఆరోగ్య సమస్యలేవైనా ఉంటే, చికిత్స కోసం భారత ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఖర్చు చేస్తుంది. ఆరోగ్య పథకం బావుంది. దేశ ప్రజల ఆరోగ్యం చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే-అందులో సందేహం లేదు! కానీ, అది నిర్వహించబడుతున్న తీరు ఎలాగుందో అధ్యయనం చేసి కాగ్ నివేదిక విడుదల చేసింది. ఈ పథకం (స్కీం)లో ప్రయోజనం పొందాలనుకునే వారు మొదట పిఎంజెఎవై ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు తీసుకోవాలి. తర్వాత ఆ స్కీంలో రిజిస్టర్ చేసుకోవాలి. అంటే తమ పేరు అందులో నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత చికిత్స చేయించుకోవాలి. ఎంత పెద్ద ఆసుపత్రిలోనైనా సరే-వచ్చే ఖర్చులో రూ. ఐదు లక్షలు భారత కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీనితో అట్టడుగు పేదలకూ ఖర్చు భరించలేని మధ్యతరగతి వారికి ఎంతో ఊరట లభిస్తుంది. అలా బాగానే ఉంది కదా? ఇందులో అవినీతి ఏముందీ? అని ఎవరికైనా అనుమానం వస్తుంది. ఆయుష్మాన్ భారత్‌ను అడ్డుపెట్టుకుని, అధికారంలో ఉన్న బిజెపి ఏం చేసిందో కాగ్ వివరాలు ఇచ్చింది. అవి ఇలా ఉన్నాయి. 1. వేర్వేరు కారణాల వల్ల అంతకు ముందే చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున డబ్బు చెల్లించింది-అంటే, చెల్లించినట్టు రాసి పెట్టారు! అసలైతే ఆ డబ్బు ఏ దేశ నాయకుడి ఖాతాలోకి పోయిందో ప్రజలు సులభంగానే ఊహించుకోవచ్చు. 2. దేశ పౌరులు మొదట ఆ స్కీమ్‌లో తమ పేరు నమోదు చేసుకుంటారు కదా? అలా నమోదు చేసుకున్న విధానం చూస్తే మతిపోతుంది. ఎందుకంటే ఒకే ఒక్క మొబైల్ నెంబర్ నుండి లక్షల మంది పేర్లు రిజిస్టర్ అయి ఉన్నాయి. ఒక కుటుంబంలోని సభ్యులు ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకుంటే, ఇంట్లో ఉన్న ఒక మొబైల్ నెంబర్‌తో నలుగురో, అయిదుగురో రిజిస్టర్ చేసుకుంటారు-నిజమే! అంతవరకు మనం అర్థం చేసుకోవచ్చు. కానీ, ఒక్క మొబైల్ నెంబర్‌తో లక్షల మంది పేర్లు రిజిస్టర్ కావడం సాధ్యమా? పైగా అంతకు ముందెప్పుడో చనిపోయిన వారి ఎకౌంట్లలోకి డబ్బులు పంపినట్లు దొంగ లెక్కలు రాసుకున్నారు. అంటే వందల కోట్ల రూపాయల్లో ఎవరికీ ఏమి ఇచ్చింది లేదు. ఒక కాకమ్మ కథ తయారు చేసి దేశ నాయకులు డబ్బు లాగేశారన్నమాట. 3. దీనివల్ల ఆయుష్మాన్ భారత్ అంటే ఆయుష్మాన్ బిజెపి అయిపోయిందన్న మాట. 4. ఈ పథకం వల్ల దేశ ప్రజలకు ఏ మాత్రం లాభం చేకూరలేదన్న విషయం కాగ్ చెప్పకనే చెప్పింది. 5. ఏడున్నర లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారని చూపించిన ఒక మొబైల్ నెంబరు గురించి ఎంక్వయిరీ చేస్తే %--% బిఐయస్ డేటా విశ్లేషకులు చెప్పిన దాని ప్రకారం అసలు ఆ నెంబర్‌తో సిమ్ కార్డు లేదు. లక్షా ముప్పయి తొమ్మిది వేల మూడు మంది రిజిస్ట్రేషన్ 8888888888 (పది సార్లు 8) నెంబరుగల మొబైల్‌తో చేశారు. తొంబయి ఆరు వేల నాలుగు వందల అరవై మంది-అంటే సుమారు లక్ష మంది మొబైల్ నెంబరు 9000000000 (9-9 సున్నాలు)తో రిజిస్టరయ్యారు. ఇంకా 20 వేల మంది ఇలాంటి ఒక లేని, తప్పుడు మొబైల్‌తోను, మరో 15 వేల మంది మరో దొంగ మొబైల్ నెంబర్‌తోనూ అలా అలా లక్షల మంది రిజిస్టర్ అయ్యారు. వారివారి దొంగ ఖాతాల్లోకి డబ్బులు పంపినట్లు రికార్డులు సృష్టించుకున్నారు అని కాగ్ నిరూపించింది. పొరపాటున విషయం బయటపడి విచారణ జరిగితే ఎలా? అన్న భయం లేకుండా, తెగించి రికార్డులు తయారు చేసుకున్నారు. ఇంకా కాగ్ చెప్పిన విషయమేమంటే-"లబ్ధిదారులు" చనిపోయిన తేదీ తర్వాత- కొంతకాలం తర్వాత.. ఎప్పుడో వారి ఎకౌంట్లో డబ్బులు వేసినట్టు రికార్డు సృష్టించారన్నమాట! ప్రభుత్వ శాఖలో ఉండే మరణాల లిస్టు బయటికి తీసి ఇలా ఆరోగ్య పథకానికి డబ్బులిచ్చామని చక్కగా కథ అల్లుకున్నారు. మూరు□ల తెలివితేటలు ఇదిగో ఇలా ఉంటాయి! అందుకే జర్మన్ నవలా రచయిత ఫ్రాంజ్ కాఫ్కా అన్నాడు "వారి మూర□త్వం వల్లనే వారికి వారిపై అంతగా నమ్మకం ఉంటుంది!" అని! మూరు□ల గురించి చెప్పాడు. ఆనాడు యుపిఎ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టడానికి కాగ్ ఇచ్చిన రిపోర్టు మార్చి కాంగ్రెస్‌ను విమర్శించారు కదా? మరి పదేళ్లుగా దోషుల్ని జైలుకు ఎందుకు పంపలేదూ? -అని సామాన్యుడు ప్రశ్నిస్తాడు కదా? అంటే -అవినీతి ఆనాటి ప్రతిపక్ష బిజెపిదేనని తేలిపోయింది. ఇప్పుడు కూడా అధికార బిజెపిదే అవినీతి అని తేటతెల్లమయ్యింది. ఎందుకంటే ఈ వివరాలు తెచ్చి ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం లేదు. (న్యూట్రల్‌గా ఉండే మీడియా ఇచ్చిన ఆధారాలను బట్టే నేను విషయాలు తెలియజేస్తున్నాను) విపక్షాలు గెలిచిన చోట డబ్బులు వెదజల్లి అధికారం స్వంతం చేసుకోవడం అధికార బిజెపికి మామూలై పోయింది. ఒక రకంగా అదీ అవినీతే. అన్నన్ని డబ్బులు ఎలా వెదజల్లుతున్నారంటే ఇదిగో ఇలా ప్రజలకు తెలియకుండా ప్రజల సొమ్ము స్వాహా చేస్తున్నారన్నమాట! బ్యాంకులు దోపిడీ చేసి లక్షల కోట్లు కొల్లగొట్టుకుపోయిన గుజరాత్ దొంగల్ని దేశం దాటించడం తర్వాత రుణమాఫీ పేరుతో అవన్నీ మాఫీ చేయడం బిజెపి ప్రభుత్వపు అవినీతి కాదా? బిజెపి పార్టీ ఒక 'వాషింగ్ మిషన్' అని అందులో వేసి ఉతుక్కుంటే ఎంతటి వారైనా నీతిమంతులుగా, పని మంతులుగా తయారై వచ్చి దేశ భక్తులవుతారని ఆ పార్టీ చెప్పుకుంటుంది. అదే విధంగా ఇ.డి బెదిరింపులకు లొంగి బిజెపికి లొంగి అందులో చేరిపోయిన వారెందరూ? అజిత్ పవార్, ఎడియూరప్ప, జ్యోతిరాదిత్య సిధియా, సువేందు అధికారి, హిమంత బిశ్వ శర్మ, ముకుల్ రారు, ప్రఫుల్ పటేల్, శివరాజ్ సింగ్ చౌహాన్, రమేశ్ పోఖ్రియాల్%ా%లాంటి వారు ఒకప్పుడు అవినీతిపరులు. బిజెపిలో చేరాక ఇప్పుడు నీతిపరులయ్యారు. ఇదంతా బిజెపి ఆర్ఎస్ఎస్ %-అర్హులైన వారికి ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బును అక్రమంగా మళ్లించి %--% ప్రభుత్వ ప్రకటనలకు వాడుకున్నారని కాగ్ రిపోర్టు చేసింది. 2019 ఎన్నికలకు ముందు పెద్ద పెద్ద హోర్డింగ్‌లకు, పత్రికలు, టి.వి ప్రకటనలకు వాడుకుంది. వృద్ధులకు, వికలాంగులకు, రిటైరయిన ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వడం కన్నా-తమ ప్రభుత్వ ప్రకటనలే ముఖ్యమనుకుంది -బిజెపి కేంద్ర ప్రభుత్వం! మరో విషయమేమంటే 'బిజినెస్ లైన్' పత్రిక 31 జులై 2023న హర్యానా-ఫరీదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఒక స్కాంపై సవివరమైన వ్యాసం ప్రచురించింది. 2015-2020 మధ్యకాలంలో వేర్వేరు పనులకు సంబంధించిన చెల్లింపులు కేవలం ఒకే ఒక్క కాంట్రాక్టర్‌కు చెల్లించారు. నియమ నిబంధనలకు నీళ్లొదిలి, కళ్లు మూసుకుని అదే ఫరీదాబాద్‌కు చెందిన బిజెపి మద్దతుదారయిన సత్‌బీర్ సింగ్ అనే కాంట్రాక్టర్‌కు 5 వేల ఓచర్ల ద్వారా విడతల వారీగా రూ. వంద కోట్ల పైచిలుకు డబ్బు చెల్లించారు. అక్కడేమైనా అభివృద్ధి జరిగిందా అంటే అదీ లేదు. అంతా పేపర్ మీదే ఉంది. ఆ కాంట్రాక్టర్ ద్వారా డబ్బంతా బిజెపి అగ్ర నాయకులకు చేరిందని ప్రత్యేకంగా ఊహించనక్కర లేదు. మోడీ ప్రభుత్వంలో అవినీతి జరగలేదనీ, జరగడం లేదనీ కాదు %--% మీడియా ప్రజలకు చెప్పడం లేదు %--% అంతే!! కోవిడ్ సమయంలో చూశాం. దేశ ప్రజలకు ఈ బిజెపి ప్రభుత్వం కల్పించిన రక్షణ ఏమీ లేదు. పైగా తమది నిజాయితీ గల ప్రభుత్వమని అగ్రనాయకులే ప్రచారం చేసుకుంటున్నారు. గ్యాసు, పెట్రోలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయి. టాక్సులు విపరీతంగా పెరిగాయి. 'హంగర్ ఇండెక్స్'లో దేశం అట్టడుగున ఉంది. మత కలహాలు చెలరేగే దేశాల జాబితాలో పై స్థానం ఆక్రమించింది. రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. రామాలయం పేరు మీద దాని చుట్టూ అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న దోపిడీ ఒక్కొక్కటి బయటికి వస్తోంది. యువత అధికంగా ఉన్న దేశం మనది. అందుకే దేశ భవిష్యత్తు యువత నిర్ణయం మీదే ఆధార పడి ఉంది. 'జై శ్రీరామ్' నినాదం ఎవరికీ తిండి పెట్టదు. కూడు గుడ్డానివ్వదు. మోడీ ప్రభుత్వం పెంచి పోషిస్తున్న మూరత్వాన్ని బద్దలు కొట్టుకుని యువత బయటపడాలి! ఒకప్పుడు ఈస్ట్ ఇండియా కంపెనీని తన్ని తగలేసినట్టే ఇప్పుడు ఈ నార్త్ ఇండియా కంపెనీని కూడా వదిలించుకోవాలి.

# బైడెనోమిక్స్ బండారం!



విఫల రాజకీయ నేతలు ప్రపంచమంతటా అనుసరించే పద్ధతి ఒక్కటే. ఒకరిని చూసి ఒకరు నినాదాలను కాపీ కొడుతుంటారు. గతంలో అమెరికాలో రోనాల్డ్ రీగన్ అనుసరించిన విధానాలకు రీగనోమిక్స్ అని పేరు పెట్టారు. ఇప్పుడు బైడెనోమిక్స్ అంటున్నారు. మన దేశంలో మోడినోమిక్స్ గురించి తెలిసిందే. ఎవరు ఏ పేరు పెట్టుకున్నా పూసల్లో దారంలా కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలే తప్ప మరొకటి కాదు. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయంటూ చెప్పిన చోట చూస్తే చిన్న నీటి కుంట కూడా కనిపించదు. గతంలో దేశం వెలిగిపోతోందని వాజ్‌పేయి చెబితే ఇప్పుడు వికసిత భారత్ అంటూ నరేంద్ర మోడీ ఊరూరా తిరుగుతున్నారు. అమెరికాలో ఈ ఏడాది నవంబరులో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే డెమొక్రటిక్ పార్టీ తరఫున జో బైడెన్, రిపబ్లికన్ల అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ ఖరారైనట్లు వార్తలు. ఇద్దరూ రెండోసారి గెలిచేందుకు పోటీ పడుతున్నారు. ట్రంప్ అమెరికాకే అగ్రతాంబూలం అంటుంటే మరోసారి అమెరికాలో సూర్యోదయం అని జోబైడెన్ ఓటర్లను ఆకట్టుకునేందుకు చూస్తున్నారు. పది సంవత్సరాల తరువాత నరేంద్రమోడీ గ్యారంటీలంటూ టీవీలు, ఇతర మాధ్యమాల్లో ఊదరగొడుతున్నారు. బైడెన్ కోసం రూపొందించిన ఒక నిమిషపు ప్రచార ప్రకటన "అమెరికాలో మరోసారి సూర్యోదయం, దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా నేడు పురుషులు, మహిళలు పనులకు వెళుతున్నారు. ఒక చిన్న పట్టణంలో ఐదున్నర వేల మంది వివాహం చేసుకోబోతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ద్రవ్యోల్బణం ఇప్పుడు సగమే ఉంది, ప్రగాఢ విశ్వాసంతో భవిష్యత్‌ను మనం చూడవచ్చు" అని దానిలో ఊదరగొట్టారు. అది నిజమా?

జో బైడెన్ ఎన్నికైనపుడు అమెరికా "దౌర్భాగ్యం లేదా దుర్దశ లేదా యాతన రెండవ సూచిక 17.65 శాతం"గా ఉంది. ఇప్పుడు రెండోసారి ఓట్లడుగుతున్నపుడు 23 శాతం ఉందని, జనం పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయానికి 24 శాతానికి పెరగవచ్చని బ్లూమ్‌బెర్గ్ ఎకనమిక్స్ తాజాగా ప్రకటించింది. దీని అర్థం ఏమిటంటే సగటు అమెరికన్ పౌరుడి జేబులు ఖాళీ అవుతున్నాయి. నిజ వేతనాలు పెరగటం లేదు, ద్రవ్యోల్బణం కారణంగా కొనుగోలు శక్తి తగ్గిపోతున్నది. బైడెన్ కంటే ముందు నాలుగు సంవత్సరాల్లో నిజ వేతనాలు 2.8 శాతం పెరిగితే మూడేళ్ల బైడెన్ ఏలుబడిలో పెరిగింది కేవలం 0.76 శాతమే. అంటే పరిస్థితి దిగజారిందని దౌర్భాగ్య సూచిక నిర్ధారించినట్లే కదా! ఇలాంటి స్థితిలో ఓటర్లు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. బహుశా ఈ వైఫల్యాన్ని పసిగట్టే మన నరేంద్ర మోడీ గారి జిగినీ దోస్తు డోనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారానికి వస్తాననే ధీమాను వెల్లడిస్తున్నాడేమో. ప్రపంచంలో అత్యంత పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ కలిగినదిగా, ఇటీవలి దశాబ్దాలలో అత్యంత బలీయమైనదిగా బైడెన్ ప్రచారం చేసుకుంటున్న అమెరికాలో అంతా బాగుంటే జనాల పరిస్థితి ఎందుకు దిగజారుతున్నట్లు? నిజవేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగకపోవటం, 2022లో మధ్యతరగతి ఆదాయ కుటుంబాలపై 20 నుంచి 30 శాతం పన్నులు పెంచటం, కార్పొరేట్ల మీద పెంచిన పన్నుల్లో 70శాతం భారాన్ని కార్మికులే భరించాల్సి వచ్చిందని టాక్స్ పాలసీ సెంటర్, టాక్స్ ఫౌండేషన్ సంస్థల అధ్యయనంలో తేలింది. సర్వరోగ నివారిణి జిందా తిలిస్మాత్ అన్నట్లుగా జన జీవితాలు దుర్భరం కావటానికి ద్రవ్యోల్బణమే కారణమని ప్రభుత్వం, దాని సమర్థకులు నమ్మించేందుకు చూస్తారు. సాధారణ జన పరిస్థితి దిగజారుతున్నది తప్ప కార్పొరేట్లకు ఎలాంటి ఇబ్బంది లేదు. అంటే ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, నిజ వేతనాల స్థంభన తప్ప మరొకటి కాదు. బైడెనోమిక్స్, ట్రంప్‌నోమిక్స్ పేరు ఏదైనా అమెరికా పౌరుల పరిస్థితి దిగజారుతున్నది. శ్రామిక శక్తి భాగస్వామ్యం, ఉపాధి 2019 స్థాయి కంటే తక్కువగా ఉంది. ఏటా రెండులక్షల కోట్ల డాలర్ల ప్రభుత్వ లోటు, 34లక్షల కోట్ల డాలర్ల అప్పు ఉంది. 2021-23 మధ్య వినిమయ ధరల ద్రవ్యోల్బణం 17.6 శాతం కాగా ఆహార 33.7, గృహ వసతి 18.8, ఇంధనం 32.8, ఒకసారి కొన్న తరువాత తిరిగి వెనక్కు తీసుకోని వస్తువుల ద్రవ్యోల్బణం 30 శాతం ఉన్న తరువాత నిజవేతనాల్లో సగటున 0.7 శాతం పెరిగితే జనాలు విషాదంతో నవ్వుకోవటం తప్ప మరొకటి కాదు. ఈ వైఫల్యాలకు తోడు అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, గాజాలో ఇజ్రాయిల్ ఊచకోతల పట్ల అనుసరిస్తున్న వైఖరి మీద జనాల్లో వ్యతిరేకత పెరుగుతోంది. అందుకే వారి ఆగ్రహాన్ని పక్కదారి పట్టించేందుకు ఇజ్రాయిల్ మీద విమర్శలు చేసినా, రష్యాను వెనక్కు కొడతామని ప్రగల్భాలు పలుకుతున్నా ప్రయోజనం కనిపించటం లేదు. అందుకే ఎన్నికల ముందు జో బైడెన్ ఇంటా బయటా తీవ్ర వ్యతిరేకత, విమర్శలను ఎదుర్కొంటున్నారు.

# గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..
# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..

షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.



**సాయి పూజ విధానం**

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..

స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.

శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించి.. దానిపై గంగాజలం చల్లండి. విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి. సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.

పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.

ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.

సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.

పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.

సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?

సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి. గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.

సాయిబాబా ఉపవాసం చేసే విధానం

గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు.

ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్స్ట్ గురువారం ఉపవాసం కొనసాగించండి.

ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.

బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.

ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.


ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.

ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.

సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులుసాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు.

# బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని
# 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...





హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్బుషులే నివాసం ఉండేవారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు..రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

**మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...**

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

**నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...**

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది.

# నిర్వచనీయమైన అనుభూతిని పంచే
# పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!!


11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో– ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.

పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి
# శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

**సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.**





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.



శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.

సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.7/ 9

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!






సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహాల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే– తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే– ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా– అక్కడ రోడ్లు, హొటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం– ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.


# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 50,200 | .46000 |
| ముంబయి | 46200 | 50400 |
| న్యూఢిల్లీ | 46350 | 57,820.00 |

## పన్ను చెల్లింపుదారులకు అలెర్ట్.. సెప్టెంబర్‌లో

# ఈ పనులు చేయకపోతే మీ సొమ్ము ఫసక్..!




పన్ను క్యాలెండర్ పన్ను చెల్లింపుదారులకు వ్యవస్థీకృతంగా ఉండటానికి, పన్ను అవసరాలకు అనుగుణంగా ఉండటానికి ఈ చర్య సహాయపడుతుంది. అయితే పన్ను చెల్లింపుదారులు సెప్టెంబర్ 2023కి సంబంధించిన కొన్ని గడువు తేదీలు తెలుసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. టీడీఎస్ మినహాయింపుల దగ్గర నుంచి పన్ను చెల్లింపుల వరకూ వివిధ ముఖ్యమైన పనులు ఈ నెలలోనే చేయాల్సి ఉంటుంది. ఆర్థిక అంశాల నిర్వహణలో పన్ను ప్రణాళిక ఒక ముఖ్యమైన భాగం. దీని కోసం పన్ను చెల్లింపులకు సంబంధించిన కీలక తేదీలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. పన్ను క్యాలెండర్ పన్ను చెల్లింపుదారులకు వ్యవస్థీకృతంగా ఉండటానికి, పన్ను అవసరాలకు అనుగుణంగా ఉండటానికి ఈ చర్య సహాయపడుతుంది. అయితే పన్ను చెల్లింపుదారులు సెప్టెంబర్ 2023కి సంబంధించిన కొన్ని గడువు తేదీలు తెలుసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. టీడీఎస్ మినహాయింపుల దగ్గర నుంచి పన్ను చెల్లింపుల వరకూ వివిధ ముఖ్యమైన పనులు ఈ నెలలోనే చేయాల్సి ఉంటుంది. అందువల్ల సెప్టెంబర్ నెలలో కచ్చితంగా పన్ను చెల్లింపుదారులు చేయాల్సిన పనులను తెలుసుకుందాం. సెప్టెంబర్ 7, 2023 లోపు ఆగస్ట్ 2023లో పన్ను మినహాయించిన / సేకరించిన డిపాజిట్‌కి గడువు తేదీగా ఉంటుంది. అయితే ప్రభుత్వ కార్యాలయం ద్వారా తీసేసిన లేదా సేకరించిన మొత్తం పన్ను అదే రోజున కేంద్ర ప్రభుత్వ క్రెడిట్‌కి చెల్లింపు పూర్తవుతుంది. ఆదాయపు పన్ను చలాన్ ఉత్పత్తి లేకుండానే ఈ క్రెడిట్ జమ అవుతుంది. జూలై 2023లో సెక్షన్లు 194-ఐఏ, 194-ఐబీ, 194ఎం, 194 ఎస్‌కింద మినహాయించిన పన్ను కోసం టీడీఎస్ సర్టిఫికేట్ జారీ చేయడానికి గడువు సెప్టెంబర్ 14గా ఉంటుంఇ. ప్రభుత్వ కార్యాలయం ద్వారా ఫారమ్ 24జీని అందించడానికి ఇది చివరి తేదీ. ఇది చలాన్ లేకుండా ఆగస్టు 2023కి టీడీఎస్ లేదా టీసీఎస్ చెల్లించిన వారి కోసం ఉపయోగకరంగా ఉంటుంది. 2024-25 అసెస్‌మెంట్ సంవత్సరానికి అడ్వాన్స్ ట్యాక్స్ రెండవ విడత చెల్లించడానికి కూడా ఇది చివరి తేదీగా ఉంటుంది. అంతేకాకుండా ఆగస్టు 2023లో సిస్టమ్‌లో నమోదు చేసుకున్న తర్వాత క్లయింట్ కోడ్‌లు సవరించిన లావాదేవీలకు సంబంధించి స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా ఫారమ్ నంబర్ 3బీబీలో ఒక స్టేట్‌మెంట్‌ను అందించాలి. 194-ఐఏ, 194-ఐబీ, 194 ఎం, 194 ఎస్ కింద ఆగస్టు 2023లో మినహాయించిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందిం చడానికి ఇది గడువు తేదీ. సెప్టెంబర్ నాటికి, సెక్షన్ ఏబీ కింద ఒక ఆడిట్ రిపోర్ట్ కూడా ఏవై 2023-24కి సంబంధించి కార్పొరేట్ అసెస్సీ లేదా నాన్-కార్పొరేట్ మదింపుదారు ఫైల్ చేయాల్సి ఉంటుంది.

# వ్యాపారం

## మీరు ఎడ్యుకేషన్ లోన్ తీసుకుంటున్నారా?

## అయితే, ఈ విషయం తప్పక తెలుసుకోండి..




ఈ దునియాలో జీవితం నెగ్గుకురావాలంటే జేబులో తప్పకుండా డబ్బులు ఉండాల్సిందే. లేదంటే ఏ పని కూడా చేయలేదు. చాలా సందర్భాల్లో మనం చూస్తూనే ఉంటాం.. డబ్బులు లేకపోవడం వల్ల ఎంతోమంది ప్రతిభావంతులు తమ చదవును మధ్యలోనే నిలిపేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే.. విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో.. ప్రభుత్వాలు, బ్యాంకులు వారికి రుణాలను అందిస్తున్నాయి. డబ్బులు లేక చదువును నిలిపివేయడం కంటే.. ఎడ్యూకేషన్ లోన్ తీసుకుని, ఉన్నత చదువులు చదవడం ఉత్తమం. అయితే, ఇతర లోన్‌ల మాదిరిగానే.. ఎడ్యూకేషన్ లోన్‌కు కూడా చాలా నియమాలు వర్తిస్తాయి. వాటిని జాగ్రత్తగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. లోన్ తీసుకున్నదాని కంటే ఎక్కువ తిరిగి ఇవ్వాల్సి వస్తుంది. ఎడ్యూకేషన్ లోన్.. స్టడీ, రాబడి సహా అనేక అంశాలపై ఆధార పడి ఉంటుంది. ఈ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందు కొన్ని ముఖ్యమైన సమాచారం తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ సమాచారం ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

వడ్డీ రేట్లు తప్పక తెలుసుకోవాలి..ఏ రకమైన లోన్ అయినా.. వడ్డీ చెల్లించాల్సిందే. అయితే, వడ్డీ ఎంత అనేది బ్యాంకులను బట్టి ఉంటుంది. ఉదాహరణకు తీసుకుంటే మీరు రూ. 3 లక్షలు రుణం తీసుకుంటే.. తిరిగి చెల్లించే మొత్తం బ్యాంకులు విధించే వడ్డీపై ఆధారపడి ఉంటుంది. తక్కువ వడ్డీ లభించే చోట రుణాలు తీసుకోవడం చాలా ఉత్తమం. 8 నుండి 11 శాతం వరకు లేదా దానికి దరిదాపులో ఉన్న వడ్డీ శాతంతో ఎడ్యూకేషన్ లోన్ తీసుకోవడం ఉత్తమం. అలాగే, మీకు లోన్ ఇచ్చే బ్యాంక్ ప్రాసెసింగ్ ఫీజు ఎంత వసూలు చేస్తుందో కూడా తెలుసుకోవడం ముఖ్యం. కొన్ని బ్యాంకులు ఎడ్యూకేషన్ లోన్‌కి ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేయవు. ఇది బ్యాంకులను బట్టి ఉంటుంది. ఎడ్యుకేషన్ లోన్ కాలిక్యులేటర్ ప్రకారం.. మీరు బ్యాంకుకు మొత్తం ఎంత డబ్బు చెల్లించాలి, అసలు మీకు ఎంత మొత్తం డబ్బు వస్తుంది అనేది ముందుగానే తెలుసుకోవాలి. ఇంటర్నెట్‌లో ఎడ్యూకేషన్ లోన్ కాలిక్యులేటర్ అందుబాటులో ఉంటుంది. దాని ఆధారంగా మీరు ఎంత లోన్ తీసుకోవాలనుకుంటున్నారు? ఎంత వడ్డీ, ఈఎంఐ ఎంత? అనేది చూసుకోవడానికి అవకాశం ఉంటుంది. వడ్డీ రేటు, ఎన్ని సంవత్సరాలకు రుణం తీసుకుంటున్నారు వంటి వివరాలను నమోదు చేస్తే ఫుల్ డీటెయిల్స్ అక్కడ మనం చూడొచ్చు. దనిబంధనలు బ్యాంకుపై ఆధారపడి ఉంటాయి..బ్యాంకులు వేర్వేరు వడ్డీ రేట్లు, వాటి విద్యా రుణ విధానాన్ని కలిగి ఉంటాయి. మీరు ఏ బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలనుకుంటున్నారో అందులోంచి ముందుగానే సమాచారాన్ని సేకరించాలి. మన దేశంలో నర్సరీ నుండి పీజీ వరకు, విదేశాలలో పరిశోధన, ఉన్నత చదువు కోసం రుణాలు అందుబాటులో ఉన్నాయి.

# భారత్, పాక్ పోరు.. అంతలోనే బాబర్ సేనకు బిగ్ షాక్.. మ్యాచ్‌కి ఆ స్టార్ బౌలర్ దూరం..!




టీమిండియాకు కోహ్లీ ఎంత బలమో.. బాబర్ సేనకు షాహీన్ అఫ్రిదీ అంత బలం. అయితే ఎల్లుండే భారత్‌తో తలపడే పాకిస్తాన్ జట్టులో షాహీన్ అఫ్రిదీ దూరం అవుతాడేమోనన్న భయం బాబర్ సేనకు పట్టుకుంది. అవును, బుధవారం నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో షాహీన్ ఆఫ్రిది గాయం కారణంగా తన కోటా బౌలింగ్ పూర్తి చేయకుండానే మైదానం వీడాడు. అతని స్థానంలో మహ్మద్ హారీస్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మైదానంలోకి వచ్చాడు. అఫ్రిదికి అయిన గాయం తీవ్రత ఎలాంటిదన్న..

ఆసియా కప్ కోసం శ్రీలంక చేరుకున్న భారత్.. ఎల్లుండే చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్ ఆడబోతుంది. భారత్, పాక్ మ్యాచ్‌లో టీమిండియాకు విరాట్ కోహ్లీ ఎంత బలమో.. బాబర్ సేనకు షాహీన్ అఫ్రిదీ అంత బలం. అయితే ఎల్లుండి భారత్‌తో తలపడే పాకిస్తాన్ జట్టులో షాహీన్ అఫ్రిదీ దూరం అవుతాడేమోనన్న భయం బాబర్ సేనకు పట్టుకుంది. అవును, బుధవారం నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో షాహీన్ ఆఫ్రిది గాయం కారణంగా తన కోటా బౌలింగ్ పూర్తి చేయకుండానే మైదానం వీడాడు. అతని స్థానంలో మహ్మద్ హారీస్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మైదానంలోకి వచ్చాడు. అఫ్రిదికి అయిన గాయం తీవ్రత ఎలాంటిదన్న దానిపై క్లారిటీ లేదు కానీ రేపటి మ్యాచ్‌కు అతను దూరం అయ్యే అవకాశం ఉందంటూ పలు కథనాలు వస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే పాక్ జట్టు టీమిండియా ముందు నిలవడం కష్టమే అవుతుంది. అందుకు కారణం కూడా లేకపోలేదు. అదేమిటంటే..

భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లో షాహీన్ అఫ్రిది అడకపోతే బాబర్ సేన తరపున ఓపెనింగ్ ఓవర్లలో టీమిండియాను కట్టడి చేయడం మిగిలిన బౌలర్ల తరం కాదు. అలాగే కొత్త బంతితో వికెట్లు తీయగల స్పెషాలిటీ పాక్ బౌలర్లలో అఫ్రిదికి మాత్రమే ఉంది. ఇంకా పవర్ ప్లేలో పరుగులను కట్టడి చేయగల అతని బౌలింగ్ లేకపోతే టీమిండియా బ్యాటర్లు ఇక రెచ్చిపోతారు. పాక్ జట్టులోని మిగిలిన బౌలర్లతో పోల్చుకుంటే షాహీన్ అఫ్రిది లీడింగ్ వికెట్ టేకర్. ఇంకా అతను ఓపెనింగ్ ఓవర్లే కాక, డెత్ ఓవర్లను కూడా సమర్థవంతంగా బౌల్ చేయగలడు. మరి భారత్‌తో జరిగే రేపటి మ్యాచ్ కోసం పాక్ ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో అతను ఉంటాడో లేదో తెలియాలంటే వేచిచూడాల్సిందే..


భారత్ - పాక్ మ్యాచ్‌కి ప్లేయింగ్ ఎలెవన్ (అంచనా):

పాకిస్థాన్ జట్టు: బాబర్ ఆజామ్ (కెప్టెన్), షాదాబ్ ఖాన్, ఫఖర్ జమాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అలీ అఘా, ఇఫ్తీకర్ అహ్మద్, మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, నసీమ్ షా, షాహీన్ ఆఫ్రిది/మహ్మద్ హారీస్, హారీస్ రవూఫ్.

భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ , శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్/ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ.

# క్రీడలు

## చరిత్ర సృష్టించిన కివీస్ కెప్టెన్.. భారత ప్లేయర్లే లేని లిస్టులో టాప్ ప్లేయర్‌గా రికార్డ్..!






న్యూజిలాండ్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో జోస్ బట్లర్ నేతృత్వంలోని ఇంగ్లీష్ టీమ్ 7 వికెట్ల తేడాతో కివీస్‌పై విజయం సాధించింది. అయితే ఈ టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టుని నడిపిస్తున్న టిమ్ సౌథీ.. తొలి మ్యాచ్‌లో కేవలం ఒక్క వికెట్ తీయడం ద్వారా ఓ అరుదైన రికార్డ్‌ను సృష్టించాడు. విచారకర విషయం ఏమిటంటే.. టిమ్ సౌథీ అగ్రస్థానంలో ఉన్న ఆ లిస్టు టాప్ 5, టాప్ 7 ప్లేయర్లో టీమిండియా నుంచి ఒక్కరు లేరు. ఇంతకీ సౌథీ రికార్డ్, ఆ లిస్టు ఏమిటంటే..%ఙఅఎ ాశీబ్ష్ట్రవవ%: ఇంగ్లాండ్‌తో బుధవారం జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ టిమ్ సౌథీ జానీ బెయిర్‌స్టోను పెవిలియన్‌కి పంపాడు. తద్వారా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా అవతరించాడు. ఇప్పటివరకు 111 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడిన సౌథీ మొత్తం 141 వికెట్లు తీశాడు. ఇంగ్లాండ్‌తో బుధవారం జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ టిమ్ సౌథీ జానీ బెయిర్‌స్టోను పెవిలియన్‌కి పంపాడు. తద్వారా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా అవతరించాడు. ఇప్పటివరకు 111 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడిన సౌథీ మొత్తం 141 వికెట్లు తీశాడు. నిజానికి ఈ మ్యాచ్ జరగకముందు.. టిమ్ సౌథీ, బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హాసన్ 140 టీ20 వికెట్లతో సమంగా ఉండేవారు. అయితే బెయిర్‌స్టో వికెట్ తీయడం ద్వారా షకిబ్‌ని సౌథీ అధిగమించి అగ్రస్థానంలో ఒంటరిగా నిలిచాడు. నిజానికి ఈ మ్యాచ్ జరగకముందు.. టిమ్ సౌథీ, బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హాసన్ 140 టీ20 వికెట్లతో సమంగా ఉండేవారు. అయితే బెయిర్‌స్టో వికెట్ తీయడం ద్వారా షకిబ్‌ని సౌథీ అధిగమించి అగ్రస్థానంలో ఒంటరిగా నిలిచాడు. దీంతో షకిబ్ అల్ హాసన్ టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండో ఆటగాడిగా మిగిలాడు. ఈ 140 వికెట్లను షకిబ్ 117 టీ20 మ్యాచ్‌ల్లో తీశాడు. దీంతో షకిబ్ అల్ హాసన్ టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండో ఆటగాడిగా మిగిలాడు. ఈ 140 వికెట్లను షకిబ్ 117 టీ20 మ్యాచ్‌ల్లో తీశాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో ఆటగాడిగా ఆఫ్ఘాన్ బౌలర్ రషీద్ ఖాన్ ఉన్నాడు. 82 టీ20 మ్యాచ్‌లు ఆడిన రషీద్ ఇప్పటివరకు 130 వికెట్లను పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో ఆటగాడిగా ఆఫ్ఘాన్ బౌలర్ రషీద్ ఖాన్ ఉన్నాడు. 82 టీ20 మ్యాచ్‌లు ఆడిన రషీద్ ఇప్పటివరకు 130 వికెట్లను పడగొట్టాడు. 99 మ్యాచ్‌ల్లో 119 వికెట్లను తీసిన న్యూజిలాండ్ ఆటగాడు ఇష్ సోథీ నాలుగో స్థానంలో ఉన్నాడు. 99 మ్యాచ్‌ల్లో 119 వికెట్లను తీసిన న్యూజిలాండ్ ఆటగాడు ఇష్ సోథీ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇక అంతర్జాతీయ టీ20 క్రికెట్ అత్యధిక వికెట్లు తీసిన ఐదో ఆటగాడిగా శ్రీలంక మాజీ బౌలర్ లసిత్ మలింగ్ ఉన్నాడు. మలింగ 84 టీ20 మ్యాచ్‌ల్లో 107 వికెట్లు పడగొట్టాడు.

# దయాపరుడు

విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.



అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.

మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.

"అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!"..

అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో.అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.

మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..

"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు."మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.

"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.

"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.

అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.

దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.

ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.

మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.

"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..

"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు."కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది.వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు.తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు.కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.

యజమానురాలు బయటికి వచ్చింది.

"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.

అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.

చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.

ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.

ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..

"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగింది భార్య.

అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు. అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు."రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు.రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు.చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు.దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు.చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా.అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు.'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు.అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.

"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.

"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.

ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోళ్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.


ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.

ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.

శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.

పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిస్సోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్" అంట తిట్టవట్టిండ్లు. మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే వేయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.

అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్‌నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.

అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.

"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.

ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషిన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్‌చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.

"ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.